www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com



AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం






akshithanews

akshithatelugudaily



సంపుటి : 14 సంచిక : 127 | మంగళవారం 26, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00


## సివిల్ సప్లై శాఖపై

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం

- "మిల్లర్ల దగ్గర ఉన్న లెవీ ధాన్యం స్వాధీనం చేసుకుంటాం
- ప్రతి ఏటా సివిల్ సప్లై శాఖ 3 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి
- బియ్యాన్ని తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక సిస్టం ద్వారా అమ్ముతాం
- అవసరమైతే ఓపెన్ మార్కెట్‌లో బహిరంగ వేలం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్వరం



**హైదరాబాద్ , అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జ్వరం బారిన పడ్డారు. జూబ్లీహిల్స్‌లోని రేవంత్ నివాసంలో ఆయనకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి జ్వరం, గొంతు నొప్పితో రేవంత్ బాధపడుతున్నట్లు సమాచారం. ఇంటి వద్దే ఫ్యామిలీ డాక్టర్ రేవంత్‌ను పరీక్షించి, మందులు సూచించినట్లు తెలుస్తోంది. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలోనూ రేవంత్ కొంత నీరసంగా కనిపించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరమే రేవంత్ స్వల్ప అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది.



వివరాలు 2లో.

## కాంగ్రెస్ డీఎన్ఏలో హిందూ వ్యతిరేక ధోరణి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



వివరాలు 2లో.

## బెల్ట్ షాపుల మూసివేతపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష

## నల్లగొండ జిల్లాలో రెండు వేర్వేరు ప్రమాదాలు.. ఆరుగురు మృతి

నల్లగొండ జిల్లాలో రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు మృతిచెందారు. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో నిడమనూరు మండలంలో వెంపాడు స్టేజి వద్ద నడుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఓ బైకు ఢీకొట్టింది. దీంతో బైకర్ కేశవులుతోపాటు పాదచారి సైదులు మృతిచెందారు.

వివరాలు 2లో...



## కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

**హైదరాబాద్ ,**

నల్లగొండ జిల్లాలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల దుర్ఘటనలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడటంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నిరంకుశత్వం, దురహంకారాన్ని

# సమర్థిస్తోంది : ఖర్గే



రాజ్యసభ చైర్మన్ లేఖ నిరంకుశత్వాన్ని, దురహంకారాన్ని సమర్థిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌కి రాసిన లేఖకు ఖర్గే సోమవారం ప్రత్యుత్తరమిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకు, పార్లమెంట్ నిబంధనలను విధ్వంసం చేయడానికి, రాజ్యాంగం గొంతు నొక్కేందుకు అధికార పార్టీ ప్రతిపక్ష ఎంపిలపై సస్పెన్షన్ 'ఆయుధాన్ని' అనువైన సాధనంగా ఎంచుకుందని మండిపడ్డారు.

వార్త 2లో

## మానసిక వికలాంగుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తించొద్దు



కొందరు మానసిక వికలాంగుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తారని.. అది మంచి పద్ధతి కాదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో అభయ జ్యోతి మనో వికాస కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

వార్త 2లో




వార్త 2లో

## లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం కావాలి : కేటీఆర్

**హైదరాబాద్ ,అక్షిత ప్రతినిధి :**



లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం కావాలని, అసెంబ్లీల వారీగా భేటీలు ఏర్పాటు చేసుకోవాలని పార్టీ నేతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశించారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ నేతలతో సోమవారం కేటీఆర్ సమావేశమయ్యారు. జనవరి 26వ తేదీలోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలని కేటీఆర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో కుంగిపోవద్దని, పరాజయం చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లని, వారు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని కేటీఆర్ స్పష్టం చేశారు. సమీక్ష అనంతరం చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. తనను చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయమని కేటీఆర్ చెప్పారు. గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిన స్థానాలపై ప్రత్యేక దృష్టి పెడుతాం అని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు.

## కేటీఆర్ అహంకారం ఇంకా తగ్గలే..



**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ వంద రోజుల్లో అమలు చేయాలని బీజేపీ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ డిమాండ్ చేశారు. దరఖాస్తుల స్వీకరణను స్వాగతిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ మాదిరిగా నామమాత్రంగా దరఖాస్తులు తీసుకోవద్దన్నారు. దరఖాస్తుల స్వీకరణ రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు. అన్నిటి కంటే ముందు రేషన్ కార్డులు ఇవ్వాలని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కార్యకర్తలు కూడా దరఖాస్తుల్లో పాల్గొనాలన్నారు.

# సివిల్‌సప్లై శాఖపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం

"మిల్లర్ల దగ్గర ఉన్న లెవీ ధాన్యం స్వాధీనం చేసుకుంటాం ప్రతి ఏటా సివిల్ సప్లై శాఖ 3 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి బియ్యాన్ని తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక సిస్టం ద్వారా అమ్ముతాం అవసరమైతే ఓపెన్ మార్కెట్‌లో బహిరంగ వేలం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సివిల్ సప్లై శాఖను నిర్వీర్యం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు హుజూర్ నగర్‌లోని చౌకధరల దుకాణాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ..."మిల్లర్ల దగ్గర ఉన్న లెవీ ధాన్యం స్వాధీనం చేసుకుంటాం. ప్రతి ఏటా సివిల్ సప్లై శాఖ 3 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ బియ్యాన్ని తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక సిస్టం ద్వారా అమ్ముతాం. అవసరమైతే ఓపెన్ మార్కెట్‌లో బహిరంగ వేలం వేస్తాం. మిల్లర్ల వద్ద ఎలాంటి గ్యారెంటీ లేకుండా 22 వేల కోట్ల ధాన్యం గత ప్రభుత్వం పెట్టింది" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు

## నల్లగొండ జిల్లాలో రెండు వేర్వేరు ప్రమాదాలు.. ఆరుగురు మృతి

నల్లగొండ, అక్షిత ప్రతినిధి :

నల్లగొండ జిల్లాలో రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు మృతిచెందారు. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో నిడమనూరు మండలంలో వెంపాడు స్టేజి వద్ద నడుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఓ బైకు ఢీకొట్టింది. దీంతో బైకర్ కేశవులుతోపాటు పాదచారి సైదులు మృతిచెందారు. కేశవులు మరణవార్త తెలుసుకున్న అతని కుటుంబ సభ్యులు పెద్దవూర మండలం మల్లెవాని కుంట తండా నుంచి ఆటోలో ప్రమాద స్థలికి బయల్దేరారు. ఈ క్రమంలో పార్వతీపురం వద్ద వారి ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరు దవాఖానలో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మృతులను గుణ్య, నాగరాజు, పాండ్య, బుజ్జిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా, ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చనిపోవడంతో మల్లెవానికుంటలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

## నిరంకుశత్వం, దురహంకారాన్ని సమర్థిస్తోంది : ఖర్గే

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

రాజ్యసభ చైర్మన్ లేఖ నిరంకుశత్వాన్ని, దురహంకారాన్ని సమర్థిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌కి రాసిన లేఖకు ఖర్గే సోమవారం ప్రత్యుత్తరమిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకు, పార్లమెంట్ నిబంధనలను విధ్వంసం చేయడానికి, రాజ్యాంగం గొంతు నొక్కేందుకు అధికార పార్టీ ప్రతిపక్ష ఎంపిలపై సస్పెన్షన్ 'ఆయుధాన్ని' అనువైన సాధనంగా ఎంచుకుందని మండిపడ్డారు. రాజ్యసభ చైర్మన్ లేఖ పార్లమెంటు పట్ల మోడీ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని, దురహంకారాన్ని సమర్థిస్తోందని అన్నారు. ధన్‌ఖర్ లేవనెత్తిన పాయింట్లను ప్రస్తావిస్తూ.. తమ ఆందోళనను నిష్పాక్షికంగా మరియు తటస్థంగా పరిశీలించాలని కోరారు. ప్రత్యేకాధికార తీర్మానాలను కూడా ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు ఆయుధంగా వినియోగించిందని, ఇది పార్లమెంట్‌ను అణగదొక్కేందుకు పాలక వర్గం ఉద్దేశపూర్వకంగా రూపొందించిన విధానమని అన్నారు. మోడీ ప్రభుత్వం ఎంపిలను సస్పెండ్ చేయడం ద్వారా 146 మంది ఎంపిల ఓటర్ల గొంతుకలను సమర్థవంతంగా మూయించిందని అన్నారు. సభకు సంరక్షకుడిగా, పార్లమెంటులో తమ ప్రభుత్వం జవాబుదారీగా ఉంచే ప్రజల హక్కును చైర్మన్ కాపాడాలని మల్లికార్జున్ ఖర్గే అన్నారు.

## కాంగ్రెస్ డీఎన్‌ఏలో హిందూ వ్యతిరేక ధోరణి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ డీఎన్‌ఏలో హిందూ వ్యతిరేక ధోరణి ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ...."సనాతన ధర్మాన్ని అవమానించినప్పుడు ఏఐసీపీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించలేదు. డీఎంకే నేతలు దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మాట్లాడుతుంటే కాంగ్రెస్ ఎందుకు అదుపు చేయడం లేదు. ఇండియా కూటమిలో ఉన్న డీఎంకే నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో రాహుల్ గాంధీ చెప్పాలి. హిజాబ్ వివాదంపై కూడా రాహుల్ గాంధీ వైఖరిని వెల్లడించాలి. కాంగ్రెస్ అంటేనే మోసం, కుట్ర, మభ్యపెట్టడం. తెలంగాణలో హామీల అమలుకు మరికొంత సమయం ఇస్తాం. తగిన సమయంలోగా హామీలు అమలు చేయకపోతే కచ్చితంగా పోరాటం చేస్తాం. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని ఆరు నెలల నుంచి కాంగ్రెస్, బీజేపీ అసత్య ప్రచారం చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెడతాం" అని కవిత పేర్కొన్నారు.

### అబిడ్స్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కవిత

భాగ్యనగరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవుల చర్చిలు సందడిగా మారాయి. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అబిడ్స్‌లోని సెంటీనరీ మెథడిస్ట్ చర్చిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా పాస్టర్‌లు, క్రైస్తవ మతపెద్దలు, బిషప్?లు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. రంగురంగుల దీపాలతో చర్చిలను అలంకరించారు. నూతన వస్త్రాల ధరించి పెద్దలు, చిన్నారులు చర్చిలకు వచ్చారు. ప్రభువు ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కవిత ఆకాంక్షించారు. ప్రపంచం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకునే గొప్ప పండుగ క్రిస్మస్ అని కవిత కొనియాడారు.

## బెల్ట్ షాపుల మూసివేతపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష

నల్గొండ,అక్షిత ప్రతినిధి :

మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో బెల్ట్ షాపుల మూసివేతపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తాగుడు వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాను మద్యపానానికి వ్యతిరేకం కాదని, మద్యం ఎక్కడబడితే అక్కడ దొరకడంతో చాలా ఎఫెక్ట్ అవుతోందన్నారు. గ్రామాల్లో నాయకులందరూ ఏకమై బెల్టు షాపు లేకుండా చేయాలని సూచించారు. ఈ విషయంలో తన పదవి పోయినా పర్వాలేదని... బెల్ట్ షాపులు మాత్రం మూసివేయాల్సిందేనని అన్నారు. ఈ ఉద్యమం మునుగోడు నుంచే మొదలవ్వాలని, ప్రతి గ్రామంలో పది మందితో ఒక కమిటీ వేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## కేటీఆర్ అహంకారం ఇంకా తగ్గలే..

కరీంనగర్: ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ వంద రోజుల్లో అమలు చేయాలని బీజేపీ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ డిమాండ్ చేశారు. దరఖాస్తుల స్వీకరణను స్వాగతిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ మాదిరిగా నామమాత్రంగా దరఖాస్తులు తీసుకోవద్దన్నారు. దరఖాస్తుల స్వీకరణ రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు. అన్నిటి కంటే ముందు రేషన్ కార్డులు ఇవ్వాలని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కార్యకర్తలు కూడా దరఖాస్తుల్లో పాల్గొనాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందన్నారు. బీఆర్ఎస్ అసలు పోటీలోనే లేదన్నారు. కేటీఆర్ అహంకారం ఇంకా తగ్గలేదన్నారు. కేటీఆర్ అహంకారం బీఆర్ఎస్ కొంప ముంచిందన్నారు. 50 లక్షల కోట్ల సంపద సృష్టిస్తే.. ఒకటో తేదీన జీతాలు ఎందుకు ఇవ్వలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. భూములు ఎందుకు అమ్మాల్సి వచ్చిందని నిలదీశారు. దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

## మానసిక వికలాంగుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తించొద్దు

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేట, అక్షిత ప్రతినిధి

కొందరు మానసిక వికలాంగుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తారని.. అది మంచి పద్ధతి కాదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో అభయ జ్యోతి మనో వికాస కేంద్రం ఆధ్వర్యంలో సోలార్ సిస్టమ్, మానసిక వికలాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "మానసిక వికలాంగులకు ఉచిత కంప్యూటర్, సోలార్‌ను ప్రారంభించాం. మానసిక వికలాంగులకు అభయ జ్యోతి ఎంతగానో ఉపయోగ పడుతుంది. మానసిక వికలాంగులు వయస్సులో ఎంత పెద్దవాళ్లు అయిన చిన్న పిల్లలతో సమానం. దేశంలో, ఏ రాష్ట్రంలో అయిన 400, 700 కంటే ఎక్కువ పెన్షన్ ఇవ్వలేదు. గతం కేసీఆర్ ప్రభుత్వం వికలాంగులకు నాలుగు వేల పెన్షన్ ఇచ్చింది. నాలుగు వేల పెన్షన్‌ను, ఆరు వేలు ఇస్తామని చెప్పారని.. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెన్షన్‌ను ఆరు వేల రూపాయలను పెంచి ఇవ్వాలి. మానసిక వికలాంగులకు అవసరాల కోసం నా జీతం నుంచి కొంత డబ్బులు ఇస్తాను" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.





## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణం, మండల పరిధిలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించారు. మిర్యాలగూడ పట్టణంలోని వినోభనగర్ ఆర్సిఎం చర్చి, రంగ్రెజ్ బజార్ లోని తెలుగు బాప్టిస్ట్ చర్చి, బంగరిగడ్డలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి, సుందర్ నగర్, విద్యానగర్, రాంనగర్, గూడూరు, ఆవంతిపురం, బాదలపురం, ఆలగడప, ఏర్రావులపాడు, దుబ్బతండా, ఇందిరమ్మ కాలనీ, చింతపల్లి, నందిపాడు తదితర ప్రాంతాలు, గ్రామాల్లో అర్ధరాత్రి వరకు, ఉదయం ప్రార్థనలు నిర్వహించారు, కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. ప్రార్థనల్లో కెఎస్.విక్టర్, సంపత్ కుమార్, ఎలీషా, మేరీ విజయా, పి. జోజి, హన్యానాయక్, కోడిరెక్క రాజేంద్ర కుమార్, కోదిరెక్క శౌర, మత్తయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మునిసిపల్ చైర్మన్ తిరునగరి భార్గవ్, వైస్ చైర్మన్ విష్ణు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నిడమనూర్ మండలం పార్వతీపురం క్రాస్ రోడ్ చౌదరి హెూటల్ వద్ద సోమవారం ఆటోను లారీ ఢీ కొట్టడంతో ఐదుగురు మరణించగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారినీ వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కొంతమంది పరిస్తితి ఆందోళనకరంగా ఉందని వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకు వెళ్లారు. మృతులంతా పెద్దవూర మండలం పుల్యతండాకు చెందిన వాసులు ఒకే కుటుంబానికి చెందిన వారు. మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్కు తరలింపు. ప్రమాదంలో మరణించిన రమా వత్ సేవులు (19), రమావత్ పాండు (40)రమావత్ గణ్య (40), నాగరాజు (28), రమావత్ బుజ్జి (38)మృతదేహాలను పోస్టమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### మృతుల కుటుంబాలు, క్షత గాత్రులను పరామర్శించిన ఎమ్మేల్యే బిఎల్ఆర్......

సోమవారం ఉదయం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మృతదేహాలను సందర్శించి సంతాపం తెలిపారు. వారి కుటుంసభ్యులను పరామర్శించారు. తీవ్రంగా గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సూపింటెండెంట్ డాక్టర్ సమరథ్ శ్రీనివాస్ ను కోరారు. కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

## హనుమాన్ నగర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్రీస్తు జన్మించిన శుభదినం సందర్భంగా అందరికీ శాంతి సౌభాగ్యాలు కలగాలని అన్నారు. అనంతరం కాలనీ అధ్యక్షులు ఎం.విఠల్ మాట్లాడుతూ యేసు క్రీస్తు చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎం.విఠల్, టి.నర్సింలు, డేవిడ్,ఎర్రన్న కాసిమ్ యాదవ్, బాలు యాదవ్,మల్లికార్జున్,సోపన్ రావు,వెంకట్ యాదవ్,నరసింహ చారి,పరమేష్ గౌడ్,అప్పారావు,లోహిత్,మల్లేష్, పాల్గొన్నారు.



## బచ్చన్నపేటలో ఘనంగా ఏసుక్రీస్తు పుట్టిన రోజు వేడుకలు.

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట కాంగ్రెస్ మండల ఉప,అధ్యక్షుడు అల్వాల రమేష్ ఏసుక్రీస్తువేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బచ్చన్నపేట మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, యేసుక్రీస్తు చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో, బచ్చన్నపేట కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు కోడూరు మాత్మ చారి మండల కోశాధికారి దేవరకొండ రమేష్, బల్లెపు యాదగిరి, పెచ్చెట్టి మోహన్ రెడ్డి , రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ ఇక్బాల్



వరంగల్, అక్షిత బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర తహశిల్దార్స్ అసోసియేషన్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా వరంగల్ తహశీల్దార్ ఎన్నికయ్యారు. అదే విధంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వరంగల్ జిల్లా అయినవోలు తహసిల్దార్ కె.విక్రమ్ కుమార్ నియమితులయ్యారు.హైదరాబాదులో జరిగిన రాష్ట్ర సంఘం ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక స్థానం కల్పించారు.రాష్ట్ర నాయకులు లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశములో తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గా రాములు, సెక్రటరీగా ఫూల్ సింగ్, పాక రమేష్ లను నియమిస్తూ అదే విధంగా అసోసియేట్ ప్రెసిడెంట్ గా మహ్మద్ ఇక్బాల్ ను, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా విక్రమ్ కుమార్ ను నియమించారు.

## మంత్రి తుమ్మలని కలిసిన ఎంపిజే ఖాసీం



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రిగా భాద్యతలు చేపట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఎంపిజే ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీం మర్యాధపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మానసిక వికలాంగులతో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్న వరంగల్ సిపి

వరంగల్, అక్షిత బ్యూరో:

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా లోని హౌస్ ఆఫ్ జాయ్ వసతి గృహంలోని మానసిక వికలాంగుల మధ్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మానసిక వికలాంగులతో కల్సి కేక్ కట్ చేయడంతో పాటు,క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ మానసిక వికలాంగుల యువకులకు కేకు తినిపించందంతో పాటు పండ్లు, మిఠాయిలను అందజేశారు. అలాగే వీరికి ముప్పై రోజులకు సరిపడ నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమం లో కాజీపేట్ ఏసీపీ డేవిడ్ రాజు తో పాటు హౌస్ అఫ్ జాయ్ పాల్గొన్నారు.



# రెడ్‌సీలో రణరంగం

**సముద్రంలో కార్గో నౌకలపై హౌతీ దాడులు**

**డ్రోన్లు, క్షిపణుల ప్రయోగం**

**అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రభావం**

**పెరగనున్న చమురు, నిత్యావసరాల ధరలు**

**భారత్‌లోనూ ఆందోళన**



**జెరూసలేం :**

ఇజ్రాయిల్–హమాస్ యుద్ధ జ్వాలలు ఇప్పుడు సముద్రానికీ వ్యాపించాయి. సముద్రం ఇప్పుడు అనేక దేశాలకు యుద్ధ భూమిగా మారింది. హమాస్‌కు మద్దతు ఇస్తున్న హౌతీ రెబల్స్ ఇజ్రాయిల్ వెళుతున్న లేదా ఆ దేశంతో సంబంధం ఉన్న నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారు. నౌకలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ సమాజంలో ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. ఇజ్రాయిల్, హమాస్ మధ్య అక్టోబర్ 7న యుద్ధం ప్రారంభమైంది. ఇజ్రాయిల్‌లో ప్రవేశించిన హమాస్ వందలాది మందిని హతమార్చి 200 మందికి పైగా ప్రజలను బందీలను చేసింది. దీంతో హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా ఇజ్రాయిల్ గాజా, గాజా స్ట్రిప్‌పై భీకర పోరు ప్రారంభించి పాలస్తీనియా ప్రజలను పెద్ద సంఖ్యలో పొట్టనపెట్టుకుంటోంది. ఈ యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అదే సమయంలో ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకిస్తున్న హౌతీ రెబల్స్ కూడా ఆ దేశానికి చెందిన నౌకలపై దాడులు చేస్తున్నారు. వీరు ఎర్ర సముద్రం, అరేబియా సముద్రం మీదుగా వెళుతున్న అనేక నౌకలను లక్ష్యంగా చేసుకొని డ్రోన్లు, క్షిపణులతో దాడి చేస్తున్నారు. కొన్ని నౌకలను దోచుకుంటున్నారు. గడచిన నెల రోజుల వ్యవధిలోనే హౌతీ రెబల్స్ 12 సార్లకు పైగా వాణిజ్య నౌకలపై దాడులు చేశారు.

**జరిగిన దాడులు ఇవే**

గత నెల 19న హౌతీ రెబల్స్ బ్రిటన్‌కు చెందిన కార్గో నౌక 'గలాక్సీ లీడర్'పై దాడి చేసి దానిని స్వాధీనం చేసుకున్నారు. సముద్రం మధ్యలో ప్రయాణిస్తున్న నౌకపై సినీ ఫక్కీలో హెలికాప్టర్‌ను దింపి సిబ్బందిని బందీలుగా పట్టుకున్నారు. ఈ నెల 3న ఇజ్రాయిల్‌కు చెందిన రెండు నౌకలపై దాడి చేశారు. 12వ తేదీన నార్వే ట్యాంకర్‌పై క్షిపణితో దాడి చేశారు. ఈ దాడిలో ట్యాంకర్‌కు నిప్పంటుకున్నప్పటికీ ఎవరూ గాయపడలేదు. 13వ తేదీన బాబ్ అల్ మాన్‌దేబ్ జలసంధిలో మన దేశానికి చెందిన కార్గో నౌకపై రెండు క్షిపణులను ప్రయోగించారు. అయితే అదృష్టవశాత్తూ ఆ దాడి నుండి భారత నౌక తప్పించుకోగలిగింది. ఈ నెల 22న శుక్రవారం నాడు అరేబి యా సముద్రంలో ఓ నౌకపై దాడి జరిగింది . గుజరాత్‌లో ని వెరావల్ కు నైరుతి దిశలో 200 కిలోమీటర్ల దూరంలో ఈ దాడి జరిగింది. దాడి అనంతరం నౌకలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అయితే మంటలను సకాలంలో ఆర్పివేశారు. సౌదీ అరేబియా ఓడరేవు నుండి ఈ నౌక మంగళూరు వస్తుండగా ఈ ఘటన జరిగింది. శనివారం దక్షిణ ఎర్ర సముద్రంలోని అంతర్జాతీయ నౌకా ప్రయాణ మార్గాలపై హౌతీ రెబల్స్ నౌకా విధ్వంసక బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించారు. ఈ దాడులలో జరిగిన నష్టం వివరాలు ఇంకా అందలేదు.

**ధరలు పెరిగే అవకాశం**

ముడి చమురు, ఇతర నిత్యావసర వస్తువులతో సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలను లక్ష్యంగా చేసుకొని హౌతీ రెబల్స్ దాడులు సాగిస్తున్నారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో చమురు ధరలు మాత్రమే కాకుండా నిత్యావసరాల ధరలు కూడా భగ్గుమనే అవకాశం ఉంది. ఈ దాడుల కారణంగా తన వ్యాపారానికి విఘాతం కలగవచ్చునన్న ఆందోళన భారత్‌లో కూడా కన్పిస్తోంది. హౌతీ రెబల్స్ దాడులపై ప్రధాని మోడీ ఇటీవలే ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూతో మాట్లాడారు. సముద్ర మార్గంలో భద్రతపై వారిద్దరూ పరస్పరం ఆందోళనను పంచుకున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా ఈ దాడులు ఆగిపోవాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు.

**అంతర్జాతీయ సరఫరాలకు ఆటంకం**

హౌతీ దాడుల కారణంగా సముద్ర మార్గంలో జరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్యం బాగా దెబ్బతింది. ఎందుకంటే ఎర్ర సముద్రం మీదుగానే వ్యాపార కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతుంటాయి. పశ్చిమాసియా మాత్రమే కాకుండా అరేబియా, యూరప్, ఆఫ్రికా, భారత్ కూడా సముద్ర మార్గం ద్వారానే వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. హౌతీ రెబల్స్ దాడుల కారణంగా అంతర్జా తీయ సరఫరా లకు ఆటంకం కలుగు తోంది . దాని ప్రభావం ఇప్పటికే కన్పిస్తోంది. దాడుల నేపథ్యంలో ప్రపంచంలోని అతి పెద్ద కార్గో కంపెనీలు ఇకపై ఎర్ర సముద్రం ద్వారా తమ సరకు రవాణా నౌకలను పంపడానికి ఇష్టపడవు. ఆ కంపెనీలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటాయి. అయితే దీనివల్ల దూరం పెరుగుతుంది. ఫలితంగా ఖర్చు కూడా పెరుగుతుంది. వ్యయం పెరిగితే దాని ప్రభావం ఈరోజు కాకపోయినా రేపైనా ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. చివరికి ఆ భారాన్ని మోయాల్సింది వినియోగదారులే.

**ఎర్ర సముద్రమే ఎందుకు?**

హౌతీ రెబల్స్ తమ దాడులకు ఎర్ర సముద్రాన్నే ఎందుకు ఎంచుకుంటున్నారు? ప్రపంచ వాణిజ్యంలో 12% ఈ సముద్రం మీదుగానే జరుగుతోంది. ఈ మార్గం ద్వారా ప్రతి సంవత్సరం 10 బిలియన్ డాలర్ల కంటే అధిక విలువ కలిగిన సరుకులు ఎగుమతి లేదా దిగుమతి అవుతున్నాయి. దీనిని బట్టి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎర్ర సముద్రానికి ఎంతటి ప్రాధాన్యత ఉన్నదో అర్థమవుతుంది. హౌతీ రెబల్స్ ఈ మార్గాన్ని ఎంచుకోవడానికి మరో కారణం కూడా ఉంది. ఈ దాడుల వల్ల అంతర్జాతీయ సమాజంలో అలజడి మొదలవుతుందని, హమాస్‌పై యుద్ధానికి స్వస్తి చెప్పవలసిందిగా ప్రపంచ దేశాలు ఇజ్రాయిల్‌పై ఒత్తిడి పెంచుతాయని వారు భావిస్తున్నారు.
ప్రపంచానికి ఎర్ర సముద్రం ఎంతో ముఖ్యమైనది. ఈ సముద్రంలో జరిగే దాడుల నుండి నౌకలను కాపాడేందుకు అమెరికా 20 దేశాలతో ఓ కూటమిని ఏర్పాటు చేసింది. నౌకల భద్రతపై ఈ దేశాలు పరస్పరం సహకరించుకుంటాయి. సభ్య దేశాల మధ్య కుదిరే ఒప్పందాల ప్రాతిపదికనే ఏ కార్యకలాపమైనా జరుగుతుంది.

**ఆ నౌక భారత్‌ది కాదు బాన్‌ది**

న్యూఢిల్లీ : భారత్‌కు చెందిన ఇరవై ఐదు మంది సిబ్బందితో ఎర్ర సముద్రంలో ప్రయాణిస్తున్న ముడి చమురు ట్యాంకర్ డ్రోన్ దాడికి గురైంది. హౌతీ రెబల్స్ ఈ డ్రోన్‌ను ప్రయోగించారని అమెరికా సైన్యం చెబుతోంది. దాడి జరిగిన తర్వాత ట్యాంకర్ నుండి అదే ప్రాంతంలో ఉన్న అమెరికా యుద్ధ నౌకకు సందేశం వెళ్లింది. పశ్చిమ ఆఫ్రికాలోని గబాన్ దేశానికి చెందిన ఈ నౌక పేరు 'ఎంవీ సాయిబాబా'. డ్రోన్ దాడిలో ఎవరూ గాయపడలేదని, నౌకలోని 25 మంది సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని భారత నౌకాదళ అధికారులు ధృవీకరించారు. నౌకపై భారత్ పతాకం ఉన్నదని తొలుత వార్తలు వచ్చాయి. అయితే అది గబాన్‌కు చెందిన నౌక అని, భారతీయ షిప్పింగ్ రిజిస్టర్ నుండి సర్టిఫికేషన్ పొందిందని నౌకాదళం వివరణ ఇచ్చింది.

## సిద్దిపేటలో ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు.



**సిద్దిపేట డిసెంబర్ 25 అక్షిత న్యూస్.**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా %జు×% చర్చిలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు,సోదరమనిలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. మరియు క్రైస్తవ మత పెద్దలు ప్రార్ధనలు చేయడం జరిగింది.అదే విధంగా అందరితో కలిసి హరికృష్ణ కేక్ కట్ చేయడం జరిగింది. మరియు కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళల అండగా ఉంటుంది అని అన్నారు.సిద్దిపేట నియోజకవర్గంలో చర్చికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కరిస్తాం అని హరికృష్ణ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైనార్టీ వైస్ ఛైర్మన్ కలిమోద్దీన్, కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినటర్ నాయిని నర్సింహారెడ్డి, అర్బన్ మండల అధ్యక్షుడు భిక్షపతి, మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ ఛాన్ పాషా,ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వహబ్,ఎన్ ఎస్ యూ ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అజ్మత్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అర్షద్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి సీత బాలు,మైనార్టీ జిల్లా కో ఆర్డినటర్ ఇమ్రాన్ అలీ,ఎన్ ఎస్ యూ ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాయి ప్రతాప్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు బబ్బు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయునీ పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్



**అదిలాబాద్/ అక్షిత బ్యూరో**

బజార్ హత్నూర్ మండలం వర్త మన్నూర్ గ్రామానికి చెందిన పాత్రికేయులు రాజేందర్ రెడ్డి గారి తండ్రి మల్లేష్ రెడ్డి మరణించారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘ%శీ% ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## క్రిస్మస్ సందర్బంగా వర్కర్లకు దుప్పట్ల పంపిణీ



**చేర్యాల, డిసెంబర్ 25 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణానికి చెందిన వీరభద్ర బుక్ డిపో షాపులో పనిచేస్తున్న10మంది వర్కర్లకు క్రిస్మస్ వేడుకల సందర్భంగా, పట్టణానికి చెందిన సంఘ సేవకులు అందే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వర్కర్లకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని చర్చికాంపౌండ్ లోని సీఎస్ఐ చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక ప్రార్ధన ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.చర్చి ఫాదర్ బిషప్ లు ఈ సందర్భంగా ఇద్దరి మంత్రులకు ఆశీర్వచనలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులకు ప్రత్యేకంగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు చల్లని చూపు తెలంగాణ ప్రజలు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల మీద ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు.



## అదిలాబాద్ పార్లమెంట్ హస్తం టికెట్ కోట్నక తిరుపతి పట్టేనా!

**ఆదివాసీ నేత పై కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు**

**కుటుంబ రాజకీయ నేపథ్యంలో ఆదివాసి సమాజం అండ**

**ఆదివాసుల అర్తనాదాన్ని పార్లమెంట్లో వినిపిస్తా**

**కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ జిల్లా పార్లమెంట్**

**ఆశావాహుల అభ్యర్ధి కోట్నక తిరుపతి**

**కాంగ్రెస్ చూపు కోట్నక తిరుపతి వైపు**

**ప్రజల ఆలోచన తల ఆలోచన అంటున్న కోట్నాక తిరుపతి**

**ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా**

**అదిలాబాద్/ అక్షిత బ్యూరో:-**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గోండు సామాజిక వర్గం నుండి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీలో ఆదివాసి విభాగానికి మధ్యప్రదేశ్ కి జాయింట్ కోఆర్డినేటర్ గా పని చేస్తున్నారు, అలాగే తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల అమలు కమిటీ మెంబర్ గా కూడా పనిచేస్తున్నారు, మరియు ఆదివాసి ఉద్యమాలలో చురుకుగా పనిచేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ 2021 అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన దళిత గిరిజన దండోరా మహాసభను విజయవంతం చేయుటలో క్రియాశీలకంగా పనిచేశారు కోట్నాక తిరుపతి, పార్టీ ఏ పిలిపిచ్చినా తనవంతు కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4080 కిలోమీటర్లు చేసిన పాదయాత్రలో 5నెలలు రాహుల్ గాంధీ 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల నుండి మరి చూడు పాదయాత్ర కొనసాగించారు దానిలో కోట్నాక తిరుపతి భాగస్వామ్యం అవడం చాలా ఆనంద దాయకం, గతంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు మీనాక్షి నటరాజన్ చేపట్టిన పాదయాత్ర భూదాన్ పోచంపల్లి నుండి మహారాష్ట్ర వరకు పాదయాత్రలో పాల్గొనడం జరిగింది, అలాగే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా పనిచేస్తున్న భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ అదిలాబాదు నుండి ఖమ్మం వరకు కొనసాగింది ఈ పాదయాత్రలో కూడా తనదైన పాత్ర పోషించి పాదయాత్ర విజయవంతం కావడంలో క్రియాశీలకంగా పని చేశారు,కోట్నాక తిరుపతి అటు ఢిల్లీ పెద్దలతోనూ మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మంచి సంబంధాలు కలిగిన కలిగిన వ్యక్తిగా కోట్నాక తిరుపతి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారు, అందుకే అన్ని విధాలుగా అర్హతలు తనకున్నాయి కావున అధిష్టానము అదిలాబాదు పార్లమెంటు టికెట్ తనకే వస్తది అనే నమ్మకంతో పనిచేస్తున్నారు.



# నిర్వీర్యం చేశారు

**సింగరేణిని 25 ఏండ్లుగా ఏలిన గుర్తింపు సంఘాల వైఫల్య ఫలితం**

**1.16 లక్షల నుంచి 39 వేలకు పడిపోయిన కార్మికుల సంఖ్య**

**ఖజానా ఖాళీ చేసిన కేసీఆర్.. సంస్థనే మూసే పనిలో మోడీ**

**కాపాడుకోవలసిన బాధ్యత కార్మికులదే..**

**27న సింగరేణి ఎన్నికలు**



135 సంవత్సరాల చరిత్ర గల సింగరేణిని బొందల గడ్డగా మార్చిన ఘనత గుర్తింపు సంఘాలుగా ఉన్న ఏఐటీయూసీ–ఐఎన్‌టీయూసీ, టీబీజీకెఎస్‌లకే దక్కింది. 1998లో తొలిసారిగా సింగరేణిలో ఎన్నికలు జరిగాయి. ఆనాటి నుంచి ఏఐటీయూసీ 3 సార్లు, ఐఎన్‌టీయూసీ ఒక్కసారి గెలిచింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన అనంతరం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ 2012, 2017లో గెలుపొందింది.

**బొగ్గు బ్లాకులను కాంట్రాక్టీకరణ చేసిన ప్రధాని మోడీ..!**

1998 నుంచి 3 సార్లు దాదాపు పుష్కరకాలం సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ సంస్కరణలపై పోరాట బాట వదిలి పైరవీలు చేసుకుంటూ యాజమాన్యం తొత్తు సంఘంగా మిగిలింది. కార్మికులకు, సంఘాలకు వ్యతిరేకంగా సింగరేణి యాజమాన్యం ప్రవేశపెట్టిన సంస్కరణలకు తలూపింది. పైకి మాత్రం వ్యతిరేక పోరాటం అంటూ హల్‌చల్ చేసినా.. కోడ్ ఆఫ్ డిసిప్లేన్, ఓసీల ఏర్పాటు, వారసత్వ తొలగింపు, ప్రయివేటీకరణ ప్రవేశపెట్టినా నోరెత్తలేదు. కోడాఫ్ డిసిప్లేన్ వల్ల గుర్తింపు సంఘం తప్ప మిగతా సంఘాలకు యాజమాన్యంతో మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. బొగ్గుబావులపై మీటింగ్‌లకు గుర్తింపు సంఘానికే అవకాశం ఉండేటట్టు చేశారు. కార్మికుల హక్కులు కాలరాశారు. దాంతో ఆ సంఘానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. గుర్తింపు సంఘం సూచించినవారికే సింగరేణిలో ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, క్వార్టర్స్, కోరుకున్న చోట బదిలీలు, తేలికపాటి పనులు తదితర అవకాశాలు కల్పించారు. వ్యతిరేకించిన కార్మిక సంఘాల నాయకులను ఇబ్బందులకు గురిచేశారు. కఠినమైన పనులకు పంపారు. సమస్యలపై కార్మికులు గుర్తింపు సంఘం దగ్గరికి వెళితే తమ సంఘంలో చేరితేనే సమస్య పరిష్కరింపజేస్తామని తేల్చిచేప్పేవారు. ఆ విధంగా కార్మికులను లోబరుచుకున్నారు. మాట వినని కార్మికులను తేలికపాటి పనుల నుంచి కఠినమైన పనిలో వేయడం, జనరల్ షిఫ్ట్ అయితే మూడు షిఫ్టుల్లోకి మార్చడం చివరికి ఆదిలాబాద్ జిల్లా గోలేటి మైన్‌కు బదిలీ చేయడం కార్మికులు చవిచూశారు. ఇదే బాటలో ఐఎన్‌టీయూసీ నడిచింది. టీబీజీకేఎస్ గెలిచిన అనంతరం ఒకడుగు ముందుకు వేసిన మాజీ సీఎం కేసీఆర్ సింగరేణిని తన గుప్పిట్లో పెట్టుకుని రాజకీయ జోక్యానికి తెరలేపారు. రూ.29 వేల కోట్ల బ్యాంక్ బ్యాలెన్స్ ఉన్న సింగరేణి ఖజానా ఖాళీ చేసి నిర్వీర్యం చేశారు. ప్రధాని మోడీ గారేమో.. కోల్ ఇండియాలో161 బొగ్గు బ్లాకులు, తెలంగాణలో 2 గనులను ప్రయివేటీకరణ చేశారు. గుర్తింపు సంఘాలేమో చోద్యం చూస్తూ గడిపేశాయి.

**సింగరేణిలో సంస్కరణలతో దిగజారిన కార్మికులు, బావుల సంఖ్య**

సింగరేణిలో గుర్తింపు సంఘాలు యాజమాన్యానికి బాసటగా నిలవడంతో సంస్కరణల బాట పుంజుకొంది. ఖమ్మం, వరంగల్, కరీంనగ్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో 56 భూగర్భ బావులు ఉండగా నేడు 22కు పడిపోయాయి. ఓసీల సంఖ్య 18కి చేరింది. 1.16లక్షల మంది ఉన్న కార్మికులు నేడు 39 వేలకు పడిపోయారు. యాంత్రీకరణతో పాటుగా బొగ్గు ఉత్పత్తి పెరిగింది. భూగర్భ గనుల స్థానంలో ఓసీల సంఖ్య పెరుగుతోంది. కాంట్రాక్టు కార్మికుల సంఖ్య 25 వేలకు చేరింది. సింగరేణి కార్మికులకు మినిమం రూ.28 వేల వేతనం కాగా కాంట్రాక్టు కార్మికులకు కేవలం రూ.8వేలు మాత్రమే. వారు శ్రమ దోపిడీకి గురౌతున్నారు. బొగ్గు గనులున్న పట్టణాలు నిర్వీర్యం అవుతున్నాయి. దీనికి నిదర్శనం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు. బ్రిటీష్ కాలంలో 1889లో బొగ్గుట్టగా పేరొందిన పట్టణం నేడు బొందల గడ్డగా మారింది. ఇక్కడ ఇండ్లకు, స్థలాలకు విలువ లేకుండా పోయింది. రాబోయే కాలంలో కొత్తగూడెం, మణుగూరు, సత్తుపల్లి, భూపాలపల్లి, గోదావరి ఖని, తదితర పట్టణాల గతీ ఇంతే కానుంది. దీనిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడ్డ లక్షలాది మంది ప్రజలు ఉపాధి కోల్పోయారు. దీనికి కారణం ఆనాటి గుర్తింపు సంఘాలేనని కార్మికులంటున్నారు.

**నిశ్శబ్ద యుద్ధం ద్వారా సీఐటీయూను గెలిపించండి**

ఈ నేపథ్యంలో డిసెంబర్ 27న సింగరేణి వ్యాప్తంగా బొగ్గుగనుల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్నాయి. 'నిశ్శబ్ద యుద్ధం ద్వారా సీఐటీయూను గెలిపించండి.. ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు చేయండి.. అంటూ ఆ సంఘం నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఎస్ఎన్ఎల్‌లో 25 ఏండ్లుగా సీఐటీయూ గుర్తింపు సంఘంగా ఉంది. రామగుండం ఎన్‌టీపీసీ, హైదరాబాద్‌లోని బీహెచ్ఈఎల్, మహేంద్ర అండ్ మహేంద్ర, ఐడీపీఎల్, బీడీఎల్, ఈఎల్ఎల్, రెడ్డి ల్యాబ్, అరవింద్ ల్యాబ్, ఎంఆర్ఎఫ్ టైర్స్, విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్‌లో సీఐటీయూనే కార్మికులు గెలిపించారు. రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోని పరిశ్రమల్లో ఇటీవల ఎన్నికలు జరిగితే స్వయంగా రాష్ట్ర మంత్రులు ప్రచారం చేసి పోటీలో పాల్గొన్నా వారిని కార్మికులు చిత్తుగా ఓడించి సీఐటీయూ నాయకులను గెలుపించుకున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# హామీలు మరచిన సర్కారు !

ఈ వాగ్దానాల అమలు కోసం రాష్ట్రంలోని 123 నగర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ పరిధిలోకి వచ్చే సుమారు 46 వేల మంది పారిశుధ్య కార్మికులు గత నాలుగున్నరేళ్లుగా అవిశ్రాంతంగా పోరాడుతున్నారు. ఇంకో మూడు నాలుగు నెలల్లో ఎన్నికల కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు గోదాలోకి దిగిపోయాయి. 'మాట తప్పం, మడమ తిప్పం అంటూ మీరిచ్చిన హామీలను అమలు చేయకుండా మరలా ఎన్నికలకు ఎలా వెళ్తారు?' అని ప్రశ్నిస్తూ మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు సైరన్ మోగించారు. 'ఇంకో ఆరు నెలల్లో మన ప్రభుత్వం వస్తుంది. మన ప్రభుత్వం




వచ్చిన ఆరు నెలల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తాం.

టైం స్కేలు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన జీతం అమలు చేస్తాం. వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తాం అంటూ గత ఎన్నికలకు ముందు సంకల్ప పాదయాత్రలోనూ, శాసనసభలోను ప్రతిపక్ష నాయకుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు కోసం ఈ నెల 26వ తేదీ నుండి ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ వాగ్దానాల అమలు కోసం రాష్ట్రంలోని 123 నగర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ పరిధిలోకి వచ్చే సుమారు 46 వేల మంది పారిశుధ్య కార్మికులు గత నాలుగున్నరేళ్లుగా అవిశ్రాంతంగా పోరాడుతున్నారు. ఇంకో మూడు నాలుగు నెలల్లో ఎన్నికల కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు గోదాలోకి దిగిపోయాయి. 'మాట తప్పం, మడమ తిప్పం%ొ''%అంటూ మీరిచ్చిన హామీలను అమలు చేయకుండా మరలా ఎన్నికలకు ఎలా వెళ్తారు?' అని ప్రశ్నిస్తూ మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు సైరన్ మోగించారు.

### పాలకులందరిదీ ఒకటే దారి

అధికార పీఠం ఎక్కే ముందు చెప్పే మాటలకు తీరా గద్దెనెక్కిన తర్వాత అనుసరించే విధానాలకు పాలకులందరిది ఒకటే దారి! "తెలుగుదేశం పార్టీని గద్దెనెక్కిస్తే రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తాం" అంటూ 2014 ఎన్నికల మేనిఫెస్టోలో సైతం ప్రకటించింది టిడిపి. తర్వాత ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మొండి చేయి చూపింది. కనుక తెలుగుదేశం పార్టీ 2019 ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల్లో ఉన్న అసంతృప్తిని సొమ్ము చేసుకునేందుకు నాడు ప్రతిపక్ష పార్టీగా ఉన్న వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి గారు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ఊరూవాడతో పాటు అసెంబ్లీలోను ఊదరగొట్టారు. గత నాలుగున్నరేళ్లుగా ఔట్‌సోర్సింగ్ కార్మికులు కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారు. వారి ఆశలను గత టిడిపి ప్రభుత్వం మాదిరిగానే వైసిపి ప్రభుత్వం కూడా అడియాసలు చేసింది.

### ప్రభుత్వ ఫ్లాప్ సినిమా ఆప్కాస్

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం వచ్చీ రాగానే ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఆప్కాస్ పేర శఠగోపం పెట్టింది. గతంలో మధ్యవర్తి కాంట్రాక్టర్ ద్వారా పని చేసిన కార్మికులను దోపిడీ నుండి విముక్తి చేసేందుకు ఆప్కాస్ తెస్తున్నామంటూ 2019 ఆగస్టు 15వ తేదీన ప్రారంభించారు ముఖ్యమంత్రి గారు. ప్రతి పట్టణంలో ఉన్న మధ్య దళారీల బెడదైతే తొలగిపోయింది కానీ వైసిపి ప్రభుత్వం ద్వారా కొత్త సమస్యలు కార్మికులను చుట్టుముట్టాయి. అందుకు ఉదాహరణ గతంలో మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ పద్ధతి అమలులో లేదు. ఆప్కాస్ వచ్చాక రిటైర్మెంట్ విధానాన్ని బలవంతంగా కార్మికులపై రుద్దారు. ఆప్కాస్ మున్సిపల్ కార్మికులతో పాటు ఇతర డిపార్ట్‌మెంట్లలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ ఉద్యోగులుగా నమోదు చేశారు. ఉద్యోగులకు అమలు చేస్తున్న జీతభత్యాలు, సరెండర్ లీవులు, గ్రాట్యుటీ, పెన్షన్ వంటి పథకాలు ఏవీ వీరికి వర్తింపచేయలేదు. పేరు గొప్ప ఊరు దిబ్బలాగా తయారైంది ఔట్‌సోర్సింగ్ కార్మికుల పరిస్థితి. ఆప్కాస్‌లో ఉద్యోగులుగా నమోదు చేసినందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎగిరిపోయాయి. పిల్లలకు అమ్మ ఒడి, ఫీజు రీయంబర్స్‌మెంట్, కుటుంబ సభ్యులకున్న వితంతు/వృద్ధాప్య పెన్షన్ దారులకు పెన్షన్ కట్ చేశారు. దీనితో పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, కరెంట్ చార్జీలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు, చెత్త పన్ను వంటివి కార్మికుల నెత్తిన బండలుగా మారాయి. ముఖ్యమంత్రి గారు నవరత్నాలు ప్రారంభిస్తూ పారిశుధ్య కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పిన హామీ అటకెక్కింది.

### కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఒకటేనన్నారే !

అధికార పీఠం ఎక్కక ముందు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఒక్కటే, పేరులోనే తేడాలు తప్ప. చదువులు విధులు ఒక్కటే అన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. అయితే ముఖ్యమంత్రి అయ్యాక అందుకు విరుద్ధంగా కాంట్రాక్టు కార్మికులను మాత్రమే పర్మినెంట్ చేస్తూ ఔట్‌సోర్సింగ్ కార్మికులను గాలికొదిలేశారు.

## ఓలా రూ.550 కోట్ల ఐపిఒ..



న్యూఢిల్లీ :

ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) కోసం సెబీ వద్ద దరఖాస్తు చేసుకుంది. ఈ ఇష్యూలో రూ.5,500 కోట్ల నిధులు సమీకరించాలని నిర్దేశించుకుంది. ఇందుకోసం ఆఫర్ ఫర్ సేల్‌లో 95,191,195 ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. ఐపిఒ ద్వారా వచ్చిన నిధులను మూల ధన వ్యయాల, ఓలా గిగాఫ్యాక్టరీ ప్రాజెక్ట్, అనుబంధ సంస్థ ఒఇటి రుణాల చెల్లింపు, పరిశోధనా, ఉత్పత్తుల అభివృద్ధికి, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది.

## బిఒబికి చిరిగిన నోట్ల దెబ్బ-ఆర్‌బిఐ రూ.5 కోట్ల జరిమానా

న్యూఢిల్లీ :

బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి)లో చిరిగిన నోట్ల మార్పిడికి సంబంధించిన లావాదేవీల్లో వ్యత్యాసం కనబడింది. దీంతో ప్రభుత్వ రంగంలోని బిఒబికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) భారీ షాక్ ఇచ్చింది. ఈ అంశంలో తమకు ఆర్‌బిఐ రూ.5 కోట్ల జరిమానా విధించినట్లు బిఒబి శుక్రవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. అదే విధంగా చిరిగిన నోట్లలో నకిలీ నోట్లను ఆర్‌బిఐ గుర్తించింది. దీనిపై అదనంగా మరో రూ.2,750 జరిమానా వేసింది. డిసెంబర్ 18, 20 తేదీల్లో వేర్వేరుగా ఈ జరిమానా విధించినట్లు బిఒబి తెలిపింది. నిబంధనలు పాటించకుండా భారీ మొత్తంలో రుణాలు జారీ చేసినందుకు గత నెలలోనూ ఆర్‌బిఐ రూ.4.35 కోట్ల జరిమానా వేసింది. అదే విధంగా మహారాష్ట్రలోని ఠాణె జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు ఆర్‌బిఐ రూ.2లక్షల జరిమానా విధించింది. ఈ బ్యాంకు తమ డైరెక్టర్లలో ఒకరికి రుణం మంజూరు చేసిన కారణంగా ఈ జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది.




# భూయజమానులకే పరిహారం..!

### పూర్తయిన ఖరీఫ్ పంటనష్టం నమోదు ప్రక్రియ
### గ్రామ సచివాలయాల వద్ద జాబితాల ప్రదర్శన
### మరో నాలుగు రోజుల్లో తుదిజాబితా విడుదల
### 90 శాతం భూయజమానుల పేర్లే నమోదు
### క్రాప్ పేరుతో కౌలురైతులకు తీరని అన్యాయం

ఏలూరు ప్రతినిధి :

ఖరీఫ్‌లో పంట నష్టపోయిన కౌలురైతులకు తీరని అన్యాయం జరుగుతోంది. పంటనష్టం నమోదులో 90 శాతం భూయజమానుల పేర్లే నమోదయ్యాయి. దీంతో పెట్టుబడి పెట్టి నష్టపోయిన కౌలురైతులకు పంట నష్టపరిహారం అందే పరిస్థితి లేకుండాపోయింది. రెండు జిల్లాలవ్యాప్తంగా ఖరీఫ్‌లో దాదాపు నాలుగు లక్షల ఎకరాలకుపైగా రైతులు వరిసాగు చేశారు. మిచౌంగ్ తుపాను విరుచుకుపడటంతో ముఖ్యంగా వరిసాగుపై తీవ్ర ప్రభావం చూపింది. పెద్దఎత్తున పంట దెబ్బతింది. ప్రాథమిక అంచనాల ప్రకారం దాదాపు లక్షా 30 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. పూర్తిస్థాయిలో పంటనష్టం నమోదుకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో ఆ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. అభ్యంతరాల స్వీకరణ కోసం సచివాలయాల వద్ద జాబితాలను ప్రదర్శించారు. అభ్యంతరాల పరిష్కారం అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు జాబితా చేరనుంది. ఈ నెల 26వ తేదీకి రెండు జిల్లాల్లో ఎంత పంట నష్టం జరిగిందో స్పష్టత రానుంది. అయితే సచివాలయాల వద్ద ప్రదర్శించిన జాబితాలు చూసి కౌలురైతులు లబోదిబోమంటున్నారు. పంట నష్టపోయిన వాస్తవ సాగుదారుని పేర్లు జాబితాలో లేకుండాపోయాయి. ఇక్రాప్ ఆధారంగా పంటనష్టం నమోదు ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికారులు అదేవిధంగా ప్రక్రియను పూర్తి చేశారు. ఇక్రాప్‌లో భూయజమానుల పేర్లే ఉన్నాయి. దీంతో పంటనష్టం నమోదు జాబితాలోనూ అవే పేర్లను అధికారులు చేర్చారు. మిచౌంగ్ తుపాను దెబ్బకు పొలాలు నేలనంటి నీటిలో నాని దెబ్బతిన్నాయి. ఎకరాకు రూ.30 వేలకుపైగా రైతులు పెట్టుబడులు పెట్టారు. మూడెకరాలు సాగు చేసిన రైతు దాదాపు రూ.లక్ష వరకూ నష్టపోయాడు. పదెకరాలు సాగు చేసిన రైతులు రూ.మూడు లక్షల వరకూ నష్టపోయిన పరిస్థితి నెలకొంది. పంటనష్టం నమోదులో మాత్రం దెబ్బతిన్న కౌలురైతుల పేర్లు చేరలేదు. దీంతో ప్రభుత్వం అందించే సాయం కౌలురైతులకు అందని ద్రాక్షనే అని తేలిపోయింది. దీంతో కౌలురైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అధికారులను ప్రశ్నిస్తే మీ భూయజమానితో మాట్లాడుకోవాలని చెబుతున్న పరిస్థితి నెలకొంది. భూయజమానిని అడిగితే వచ్చే సీజన్‌లో పొలం సాగుకు కౌలుకు ఇచ్చే పరిస్థితి లేకుండాపోవడంతో కౌలురైతులు మౌనంగా రోదిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం కౌలుచట్టంలో మార్పులు చేసి కౌలురైతులను కోలుకోలేని దెబ్బతీసింది.

### కౌలు రైతులకు న్యాయం జరిగేదెలా

ఖరీఫ్‌లో దెబ్బతిన్న పంటలకు సంబంధించి రూపాయి పెట్టుబడి కూడా భూయజమానులు పెట్టలేదు. అటువంటప్పుడు ప్రభుత్వం అందించే సాయం వాస్తవ సాగుదారుడైన కౌలురైతులకు కాకుండా భూయజమానికి ఇస్తే ఏవిధంగా మేలు జరుగుతుందో ప్రభుత్వం చెప్పాలి. ఇదే తరహాలో పంట నష్టపరిహారంతోపాటు బీమా సొమ్ము సైతం భూయజమానుల జేబుల్లోకే వెళ్లిపోనుంది. గడిచిన ఐదేళ్లలో జిల్లాలో కౌలురైతుల ఆత్మహత్యలు పదుల సంఖ్యలో చోటుచేసుకున్నాయి. దీనికి ప్రధానకారణం పంటను కోల్పోతున్న కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందకపోవడమే. ప్రభుత్వం తమను ఆదుకుంటుందనే భరోసా వాస్తవ సాగుదారుడైన కౌలురైతులకు లేకుండాపోయింది. రెండు జిల్లాల్లోనూ మూడు లక్షల మంది కౌలురైతులు ఉన్నారు. 80 శాతం సాగు కౌలురైతులే చేస్తున్నారు. దీనిలో పది శాతం మంది కౌలురైతుల పేర్లు కూడా పంటనష్ట నమోదు జాబితాలో చేరలేదు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో కౌలురైతుల్లో తీవ్ర ఆగ్రహజ్వాలలు వ్యక్తమవుతున్నాయి. వైసిపి ప్రభుత్వం కౌలురైతులను పక్కనపెట్టి భూ యజమానులకు కొమ్ముకాస్తుందనే విమర్శలు విన్పిస్తున్నాయి.



## వివో మనీలాండరింగ్ కేసులో మరో ముగ్గురి అరెస్టు




న్యూఢిల్లీ :

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ వివో ఇండియా మనీలాండరింగ్ కేసులో తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ (ఇడి) మరో ముగ్గురిని అరెస్టు చేసింది. ఇప్పటికే నలుగురిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వివోతో పాటు మరి కొన్ని సంస్థల మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేసిన ఇడి పలు సెక్షన్ల కింద వివో ఇండియాపై అభియోగాలు మోపింది. వివో రూ.62,476 కోట్ల పన్ను ఎగవేతలకు పాల్పడిందని గతేడాది ఇడి సోదాల్లో వెల్లడయ్యింది.

## ప్రభుత్వ పాఠశాలకు ఎస్‌బిఐ లేడిస్ క్లబ్ సాయం

హైదరాబాద్ :

ఎస్‌బిఐ లేడిస్ క్లబ్ మరోమారు తన మానవత దృక్పథాన్ని చాటుకుంది. సమాజంలోని అల్ప వర్గాలకు సాయం చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలకు, విద్యార్థులకు భారీ సాయాన్ని అందించింది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని దేవరకొండ బస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మూడు కంప్యూటర్లు, నిరంతర నీటి సరఫరా



కోసం సబ్‌మెర్సిబుల్ పంప్ సెట్, ఆట వస్తువులు, పిల్లలకు బూట్లు, స్టేషనరీ తదితర ఉత్పత్తులను అందించింది. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ లేడిస్ క్లబ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రష్మి సిన్హా, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఎస్‌బిఐ లేడిస్ క్లబ్‌కు ఆ పాఠశాల హెడ్ మాస్టర్ డి కిశోర్ ధన్యవాదాలు తెలిపారు.

# షుగర్ ఉన్నవాళ్లు మామిడి పండ్లు తినొచ్చా?

వేసవిలో మామిడి పండ్ల మీద మనసు పారేసుకోని భారతీయులు ఉండరు. దాదాపు 1,500 రకాలతో.. ప్రపంచంలో సగానికిపైగా మన దేశమే ఉత్పత్తి చేస్తున్నది. ఈ మధుర ఫలాలకు ఆరువేల ఏండ్ల చరిత్ర ఉంది. కానీ, ఎవరు తినాలి? ఎవరు తినకూడదు? రోజుకు ఎన్ని పండ్లు అయితే ఫర్వాలేదు.. ఇలా ఎన్నో సందేహాలు.

### ఫైబర్ అభయం

మామిడిపండు సహా ఏ ఫలమైనా మధుమేహం నియంత్రణలో ఉన్నవారికి నిషిద్ధమేం కాదు. చాలా పండ్లలో ఫైబర్ ఉంటుంది. దీంతో వాటిలోని చక్కెర రక్తంలో కలిసే ప్రక్రియ నెమ్మదిగా జరుగుతుంది. అయితే, రక్తంలో చక్కెర స్థాయుల గురించి సమాచారం సరిగ్గా లేకపోయినా, చక్కెర స్థాయులు ఎక్కువగా ఉన్నా కార్బొహైడ్రేట్లు అధికంగా ఉండే మామిడిపండ్లను దూరం పెట్టడమే మంచిది.

### స్నాక్స్‌కు బదులుగా

ఎప్పుడూ మామిడిపండును భోజనం తర్వాత డెజర్ట్‌గా తీసుకోవద్దు. అప్పటికే కేలరీలు, కార్బొహైడ్రేట్లు శరీరంలో చేరిపోయి ఉంటాయి కాబట్టి.. పొట్టమీద మరింత భారం పడుతుంది. బ్రేక్‌ఫాస్ట్ %--% మధ్యాహ్న భోజనం మధ్యలో కానీ, మధ్యాహ్న భోజనం %--% రాత్రి భోజనం మధ్యలో కానీ తీసుకుంటే మంచిది. అలా మామూలు స్నాక్స్ స్థానాన్ని మామిడిపండుతో భర్తీ చేసుకోవచ్చు.

### మితమే మేలు..

డయాబెటిస్ ఉన్నవారు రోజుకు 150 నుంచి 200 గ్రాముల కార్బొహైడ్రేట్లు తీసుకోవచ్చు. వీటిలో పండ్ల నుంచి గరిష్టంగా 30 గ్రాములే ఉండాలనేది డాక్టర్ల సిఫారసు. 100 గ్రాముల మామిడిపండులో 15 గ్రాముల కార్బొహైడ్రేట్లు మాత్రమే ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయులను పెంచే ట్గ్లైసిమిక్ ఇండెక్స్ 50 నుంచి 55 వరకు ఉంటుంది. మామిడిపండు కూడా రక్తంలో చక్కెరను పెంచుతుంది. కానీ, వైట్ బ్రెడ్ అంత వేగంగా మాత్రం కాదు. కాబట్టి ఓ మోస్తరు మామిడిపండ్లను అప్పుడప్పుడూ తీసుకోవచ్చు. ఆ సమయంలో మిగతా ఫలాలను దూరం పెట్టాలి. కార్బొహైడ్రేట్లు కూడా పరిమితి దాటకుండా జాగ్రత్త పడాలి.

### ప్రొటీన్లతో కలిపి..

యోగర్ట్, బాదం, వాల్‌నట్స్ లాంటి ప్రొటీన్లు ఎక్కువగా ఉన్న పదార్థాలతో కలిపి మామిడిపండును తీసుకోవచ్చు. ఇవి చక్కెరను రక్తం శోషింపజేసుకోవడాన్ని నెమ్మదింపజేస్తాయి. మామిడితోపాటు కూరగాయలు, కొన్ని గింజలతో సలాడ్‌గా తీసుకున్నా మంచిదే.

### పండ్లరసాలు వద్దు

డబ్బాల్లో అమ్మే పండ్లరసాల్లో చక్కెరలు ఎక్కువ. పోషకాలు తక్కువ. కాబట్టి, తాజా పండ్లే ఉత్తమం. ఫైబర్ లేకపోతే చక్కెరలు రక్తంలో తొందరగా కలిసిపోతాయి. అంతేకాదు, ఒక గ్లాసు రసం తయారు చేయాలంటే మూడు నుంచి నాలుగు పండ్లు అవసరం. రసం తీసే క్రమంలో పండ్లలో ఉండే ఫైబర్ మాయమైపోతుంది. అంటే పండ్ల రసాలు తాగితే.. చుక్క ఫైబర్ కూడా అందదు. చక్కెర మాత్రం భారీగా శరీరంలోకి వెళ్తుంది. కాబట్టి, పండ్లరసాలకు నో చెప్పడమే ఉత్తమం. ఇలా కొన్ని నియమాలను పాటిస్తూ డయాబెటిస్ ఉన్నవాళ్లు కూడా మామిడి మజాను ఆస్వాదించవచ్చు.

# నామినీ అంశాన్ని తేలిగ్గా తీసుకుంటున్నారా.. ఈ సమస్యలు తప్పవు !

కేతన్ ఓ ప్రైవేట్ ఉన్నతోద్యోగి. హైదరాబాద్‌లోని బహుళజాతి సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. వయస్సు 45 సంవత్సరాలు. మొదట్నుంచీ అతనికి ఎలాంటి ఆరోగ్య సమస్యల్లేవు. కానీ ఒకరోజు ఉన్నట్టుండి హార్ట్ అటాక్‌తో మరణించాడు. తన పేరు మీద ఎల్ఐసీలో రూ.50 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ, రూ.30 లక్షల విలువైన షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌తోపాటు రూ.70 లక్షల బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బాండ్లు ఉన్నట్టు తేలింది. కేతన్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. వాళ్లు మైనర్లు. తండ్రి సంపాదనపైనే ఆధారపడినవాళ్లు. అలాగే కేతన్ తల్లిదండ్రులిద్దరూ తనతోనే ఉండేవారు. వీళ్లకు అనారోగ్య సమస్యలూ ఉన్నాయి. కేతన్ ఎప్పుడూ తన ఆఫీసు పనిపైనే దృష్టిపెట్టేవాడు. అందుకే నామినీ విషయంలో పెద్దగా శ్రద్ధ తీసుకోలేదు. కానీ హఠాత్తుగా చనిపోవడంతో వాటాల విషయంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాబట్టే నామినీ అంశాన్ని ఎవరూ తేలిగ్గా తీసుకోరాదని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.



## అంతా నామినీలకేనా?..

నామినీగా ఎవరి పేరుంటే ప్రయోజనం వాళ్లకే ఉంటుందంటే కూడా సరికాదు. అసలైన హక్కుదారులెవరో గుర్తించి, వాళ్లకు లబ్ధి చేకూర్చేందుకు మాత్రమే నామినీ పాత్ర కీలకమవుతుంది. అందుకే కుటుంబ తగాదాలు, డబ్బుల కోసం గొడవలుపడి తిట్టుకోవడం కంటే నామినీల విషయంలో క్లియర్‌కట్‌గా ఒక లెక్కాపత్రాన్ని మనందరమూ తయారు చేసుకోవాలని న్యాయ నిపుణులు సలహా ఇస్తున్నారు. లీగల్‌గా ఆస్తి పత్రాలే రాయాల్సిన అవసరం ఉండకపోవచ్చు, ఒకవేళ ఏదైనా జరిగితే వాళ్ల పరిస్థితి ఏంటో కూడా గమనించి మనం ముందు జాగ్రత్తపడాలి. పైన చెప్పిన కేతన్ విషయంలో భార్యాపిల్లలకే మొత్తం డబ్బులిచ్చేస్తే, తల్లిదండ్రుల పరిస్థితేంటి?.. వాళ్ల బాగోగులు చూసే వాళ్లెవరు?.. కాబట్టి పెట్టుబడులు, ఆస్తుల కొనుగోళ్ల సమయంలో ఆచితూచి వ్యవహరించి, అందరికీ లాభం చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటే.. ఎటువంటి ఇబ్బందులూ రావని అంటున్నారు.

## కుటుంబ సభ్యులకు చెప్పండి

బ్యాంకుల్లో డిపాజిట్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు, ఇన్సూరెన్స్.. ఇలా ఏది చేసినాసరే కుటుంబ సభ్యులకు వాటి గురించి చెప్పడం ఉత్తమం. వాళ్లకు తెలియకపోతే మీరెన్ని పెట్టుబడులు పెట్టినా వృథానే అని మరువద్దు. మీ తదనంతరం మీవాళ్లు కోర్టులు, బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితిని తెచ్చిపెట్టవద్దు. సక్సెషన్, లీగల్ హెయిర్ సర్టిఫికెట్లు అవసరమవుతాయి. ఇందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది. ఒక్కోసారి సమాచారమేదీ లేకపోతే ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్‌కో, ఆర్బీఐ ఖాతాల్లోకో వెళ్లిపోయి మీ కష్టం బూడిదపాలవుతుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వద్ద రూ.35,012 కోట్ల అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లున్నాయంటే నామినీకున్న ప్రాధాన్యతను మీరే అర్థం చేసుకోవచ్చు. అందుకే నామినీ పేరు తప్పక సూచించండి. ఆ పేరు రాసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోండి. బీమా సొమ్ముకు భార్య పేరును.. షేర్లు, పీపీఎఫ్, ఎన్‌పీఎస్, మ్యూచువల్ ఫండ్స్‌కు చదువుకునే పిల్లలను.. మనపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఎఫ్‌డీలు అందేలా చర్యలు తీసుకుంటే ఉత్తమమని చెప్పవచ్చు. మొత్తానికి కుటుంబ పరిస్థితులనుబట్టి మనం బ్రతికున్నప్పుడే ఓ తెలివైన నిర్ణయం మాత్రం తీసుకోవాలి.

# విదేశాల నుంచి విలువైన బహుమతులు వస్తున్నాయా? అంత ఈజీగా నమ్మేయకండి

అయినవాళ్లు కూడా అసందర్భంగా అరవెయ్యి విలువచేసే కానుకలు పంపరు! మరి ముక్కూమొహం తెలియని అపరిచితుడు ఫోన్ చేసి 'హలో.. మీకు ఓ విలువైన బహుమతి పంపుతున్నాం' అంటే చాలామంది నమ్మేస్తుంటారు. ఫేస్‌బుక్ దోస్తు అని కొందరు, ఇన్‌స్టా ఫాలోవర్ అని ఇంకొందరు స్కామర్ల బుట్టలో ఇట్టే పడిపోతున్నారు. తమ చిరునామాకు ఏనాటికీ చేరని బహుమతి కోసం పన్నుల పేరుతో ఆడే నాటకంలో చిక్కుకుంటున్నారు. బ్యాంకు ఖాతా ఖాళీ అయినట్టు సందేశం రాగానే లబోదిబోమంటున్నారు. వెతికి చూస్తే 'ఫేక్ పార్సిల్' స్కామ్ బాధితుల వార్తలు ప్రతిరోజూ పత్రికల్లో ఏదో మూలన కనిపిస్తూనే ఉంటాయి.'కొందరిని కొన్నిసార్లే మోసం చేయగలం.. అందరినీ అన్నిసార్లూ మోసం చేయలేం..' అని పెద్దలమాట. ఈ మాట ఎవరికైనా చెల్లుతుంది కానీ, స్కామర్లకు వర్తించదు. ఎవరైనా కాస్త ఏమరుపాటుగా ఉంటే చాలు.. మాటువేసి మాయచేస్తారు. ఫేక్ మెసేజ్‌తో ఎర వేస్తారు. చిక్కకపోతే ఈ-మెయిల్ ద్వారా ఓ రాయి వేస్తారు. స్పందించకపోతే కాల్ చేసి భేదోపాయం ప్రయోగిస్తారు. ఆదమరచి ఉన్నామా ఏదోరకంగా మోసం చేయడం ఖాయం!



### విలువైనవి ఎర వేసి..

ఫేక్ పార్సిల్‌ను అడ్డం పెట్టుకొని రకరకాలుగా మోసగిస్తుంటారు స్కామర్లు. ఉద్యోగులు, సంపన్నులను టార్గెట్ చేస్తారు. ముందుగా ఫేస్‌బుక్‌లోనో, ఇన్‌స్టాలోనో పరిచయం అవుతారు. ఎదుటి వ్యక్తి పురుషుడైతే.. స్కామర్ మహిళగా మైమరిపిస్తుంది. మహిళ అయితే మేల్ ప్రొఫైల్‌తో పరిచయం పెంచుకుంటారు. విదేశాల్లో ఉద్యోగమో, వ్యాపారమో చేస్తున్నట్టు నమ్మిస్తారు. మాయమాటలతో మనసులు ఇచ్చిపుచ్చుకునే వరకూ తీసుకెళ్తారు. వద్దు వద్దంటున్నా స్విట్జర్లాండ్ నుంచి రూ.10 లక్షల విలువైన రిస్ట్‌వాచ్‌నో, మెడలోకి వజ్రాల నెక్లెసో పంపిస్తున్నట్టు చెబుతారు. వాటికి సంబంధించిన ఫొటోలు కూడా పంపి 'అన్నీ మంచి శకునములే..' అనుకునేలా చేస్తారు. కొద్ది గంటల్లో చెలికాడు పంపే నెక్లెస్ తన మెడలో మెరిసిపోతుందని ఆమె కలల్లో విహరిస్తుంటుంది. 'ఓ గంట అయితే ప్రియురాలు పంపిన గడియారంతో నా దశ మారిపోతుంది' అని అతగాడు ఎదురు చూస్తుంటాడు. ఇంతలో ఫోన్ రింగ్ అవుతుంది. 'మీ పేరిట స్విస్ నుంచి విలువైన వాచ్ వచ్చింది.. కస్టమ్స్ డ్యూటీ కడితే డెలివరీ పంపుతామ'ని చెబుతాడు అవతలి వ్యక్తి. ఇదే తరహా ఫోన్ ఆ అమ్మాయికీ వెళ్తుంది. పంపించింది అయినవారే అనే భ్రమలో డబ్బులు పంపుతారు వీళ్లు. ఈ పంపే ప్రక్రియలో ఖాతా మొత్తం ఖాళీ కూడా కావొచ్చు. లావాదేవీలు సంపూర్ణంగా పూర్తయ్యాక గానీ ఫేక్ పార్సిల్ స్కామ్ అని బోధపడదు.

### బెదరగొట్టి.. కొల్లగొట్టి..

ఇంకొన్నిసార్లు దండోపాయానికి దిగుతారు స్కామర్లు. తాము టార్గెట్ చేసిన వ్యక్తికి ఫోన్ చేసి పోలీసులమని, కస్టమ్స్ అధికారులమని బెదిరింపు ధోరణిలో మాట్లాడుతారు. అతని అడ్రస్‌పై మారణాయుధాలు గానీ, డ్రగ్స్ పార్సిల్ గానీ వచ్చిందని బెదిరిస్తారు. ఆ మాటలు నమ్మి తనకేపాపం తెలియదని, వాటికీ, తనకూ ఏ సంబంధం లేదని అన్నారో.. ఏదో సాయం చేసినట్టుగా కలరింగ్ ఇస్తారు. లక్షల్లో బేరాలు మొదలుపెడతారు. మరికొందరు తప్పుడు ప్రచారం చేస్తామని బెదిరించి, డబ్బులు కొల్లగొడతారు. టార్గెట్ చేసిన వ్యక్తి ఇరుగుపొరుగును సంప్రదించి, వారి ద్వారా ఫోన్ చేయించి, ఓటీపీ సేకరించి నిండా ముంచుతారు. ఫేక్ పార్సిల్ ముప్పును తప్పించుకోవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వండి..

### ఇవి తెలుసుకోండి..

? గిఫ్ట్ వచ్చిందంటూ వచ్చే సందేశాల్లో వచ్చిన లింక్‌లను క్లిక్ చేయొద్దు. ఈ మెయిల్స్ వచ్చినా, మెసేజ్‌లు వచ్చినా ఎవరు పంపారన్నది చెక్ చేసుకోవాలి.

? మీకు సందేశం ఎవరు పంపారో (సోర్స్) తెలియకుండా, అందులోని లింక్‌లను క్లిక్ చేయొద్దు. అటాచ్ చేసిన ఫైల్స్‌లో గానీ, లింక్ సంబంధిత వెబ్‌సైట్‌లో గానీ మాల్‌వేర్ ఉండొచ్చు.

? కొరియర్ కంపెనీ ప్రతినిధులు అడ్రస్ చెప్పమంటారు కానీ, మీ వ్యక్తిగత వివరాలు, అకౌంట్ సంగతులు మెయిల్ చేయాల్సిందిగా, మెసేజ్ పంపాల్సిందిగా కోరరు.

? ఏదైనా పార్సిల్ మీ పేరిట వచ్చిందని చెప్పగానే, ఎక్కడినుంచి వచ్చిందో స్పష్టంగా తెలుసుకోండి. దానిని మీరు బుక్ చేయనట్లయితే, ఎవరు పంపారో కనుక్కోండి. సదరు కొరియర్ సంస్థ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ట్రాకింగ్ నంబర్ ద్వారా నిజానిజాలు నిర్ధారణ చేసుకోవచ్చు.

? ఆన్‌లైన్‌లో ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తే.. యూపీఐ, క్రెడిట్ కార్డు వంటి సెక్యూర్డ్ పేమెంట్ పద్ధతిని పాటించండి. అంతేకానీ, వైర్ ట్రాన్స్‌ఫర్, గిఫ్ట్‌కార్డ్స్ ద్వారా చేయొద్దు. ఒకవేళ ఏదైనా తేడా జరిగితే డబ్బులు రికవరీ చేసే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.

? పేమెంట్ ఆన్ డెలివరీ పద్ధతిని ఎంచుకోవడం అన్ని విధాలా శ్రేయస్కరం. పని సులభంగా అయిపోతుంది కదా అని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసే విధానాన్ని ఎంచు
కోకండి.

? పార్సిల్ స్కామ్‌లో చిక్కుకొని ఉంటే వెంటనే సైబర్ క్రైమ్‌కు తెలియచేయండి. టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయండి. %ష్ట్రజూం://షషష.ఛఎవతీషతీఅఎవ.స్త్రశీఙ.ఱఅ% వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఫిర్యాదు చేయొచ్చు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారానికి అంత ఎక్కువ అవకాశాలు ఉంటాయని మర్చిపోవద్దు.



# ట్రంప్ పోటీ ప్రశ్నార్థకం!

అమెరికా అధ్యక్ష పదవికి మరోసారి పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్న డొనాల్డ్ ట్రంప్ ఆశలపై కొలరాడో ఉన్నత న్యాయస్థానం తీర్పు నీళ్లు చల్లింది. ట్రంప్ మీద రకరకాల కేసులు నడుస్తున్న సంగతి తెలిసిందే. వాటన్నింటిలోకి అతి కీలకమైంది కాంగ్రెస్ భవనం క్యాపిటోల్‌పై దాడి చేయించడానికి సంబంధించిందని వేరే చెప్పాల్సిన పనిలేదు. గత ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా ఆయన తన మద్దతుదారులను రెచ్చగొట్టి కాంగ్రెస్ భవనంపై దాడికి ఉసిగొల్పారని ఆరోపణలున్నాయి. ట్రంప్ అభిమానులు దండెత్తి వచ్చి కాంగ్రెస్ ప్రాంగణంలో వీరంగం వేశారు. హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్ స్పీకర్ నాన్సీ పెలోసీ కార్యాలయాన్ని చిందరవందర చేశారు.ఆగంతకులు చుట్టుముట్టడంతో కాంగ్రెస్ సభ్యులు ప్రాణాలు అరచేత పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపారు. అగ్రరాజ్యంలో ప్రజాస్వామ్యం దుస్థితి చూసి ప్రపంచం



నివ్వెరపోయింది. ప్రత్యర్థి జో బైడెన్ ఎన్నికను అంగీకరించేందుకు నిరాకరించి ఓటర్ల మనోగతాన్ని ట్రంప్ అవమానించారు. తానే గెలిచినట్టుగా ప్రకటించాలని ఒత్తిడి తెచ్చారు. అందులో భాగంగా మద్దతుదారులను దండెత్తి రమ్మని పిలుపునిచ్చారు. దాడిలో అనేకులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో భద్రతా సిబ్బంది, ఆందోళనకారులున్నారు. ఇప్పుడు ఆ దాడే ట్రంప్ కొంప ముంచింది. సాయుధ తిరుగుబాటు చట్టం కింద కొలరాడో న్యాయస్థానం ట్రంప్‌ను ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడిగా ప్రకటించింది.

బానిస విధానాన్ని అబ్రహాం లింకన్ రద్దు చేసినప్పుడు అమెరికా ఉత్తర, దక్షిణాలుగా విడిపోయి అంతర్యుద్ధంలో మునిగింది. చివరికి బానిస వ్యవస్థ రద్దును సమర్థించే ఉత్తరాది గెలిచింది. దక్షిణాదివారు ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయ ఆధిపత్యం సాధించి తమకు ఇష్టమైన బానిస విదానాన్ని తిరిగి తెస్తారని భయపడిన అప్పటి శాసనకర్తలు సాయుధ తిరుగుబాటు చట్టాన్ని తెచ్చారు. దేశంలో ప్రభుత్వ వ్యవస్థపై సాయుధ తిరుగుబాటును రెచ్చగొట్టిన వారెవరూ ఎన్నికల్లో పోటీ చేయకుండా చూడటం దాని ఉద్దేశం. ఆ చట్టం కిందనే ట్రంప్‌కు కొలరాడో కోర్టు శిక్ష విధించింది.అమెరికా చరిత్రలో ఒక మాజీ అధ్యక్షునిపై ఈ చట్టాన్ని ప్రయోగించడం బహుశా ఇదే ప్రథమం. వచ్చే ఏడాది జరుగనున్న అధ్యక్ష ఎన్నికల్లో ఈ తీర్పు ప్రభావం చాలానే ఉంటుందని చెప్పవచ్చు. ఇతర కేసుల్లోనూ ఈ తరహా తీర్పులే వస్తే ట్రంప్ రాజకీయ భవిష్యత్తు సమాధి అవుతుందనే మాటలూ వినిపిస్తున్నాయి. అయితే అంతటితో కథ అయిపోయినట్టుగా భావించడానికి వీల్లేదు. ఈ కేసు అంతిమంగా అమెరికా సుప్రీంకోర్టులోనే తేలాల్సి ఉన్నది. ఆ కోర్టులో ట్రంప్ అనుకూల న్యాయమూర్తులదే ఆధిక్యత అంటున్నారు.కొలరాడో కోర్టు తీర్పుపై ట్రంప్ స్పందన విస్మయం కలిగిస్తున్నది. నియంతృత్వాలు ఇలాగే పుడతాయని ఆయన వ్యాఖ్యానించారు. అంటే ఒకవేళ అన్ని అడ్డంకులు తొలగిపోయి తాను గెలిస్తే నిరంకుశంగా పాలిస్తానని చెప్పకనే చెప్తున్నారాయన. ట్రంప్ స్పందన ఆయన తిరుగుబాటు కుట్రదారు అని తెలియజేస్తున్నదని అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. ట్రంప్ భవితవ్యం కోర్టుల్లో తేలుతుందా లేక ప్రజా క్షేత్రంలోనే తేలుతుందా అనేది ఉత్కంఠభరితమైన ప్రశ్న.

# ఇరానీజీ.. ఇదేనా మీ సానుభూతి?

రుతుక్రమం సమయంలో సెలవులు ఇచ్చేలా చట్టాలు రూపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం బంతిని కేంద్ర ప్రభుత్వం కోర్టులో పడేసింది. కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖను సంప్రదించడం సబబుగా ఉంటుందని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.తాజాగా ఈ అంశంపై స్పందించిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం కుదరదని కరాఖండిగా చెప్పారు. మరో అడుగు ముందుకేసి అదేమీ వైకల్యం కాదని, మహిళల జీవితంలో సాధారణ అంశమేనని చెప్పడం గమనార్హం. రుతుక్రమం సమయంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు గానూ 'జాతీయ రుతుక్రమ పరిశుభ్రత విధానం-2023' ముసాయిదాను రూపొందించినట్టు వివరించారు.ఆ సమయంలో వచ్చే నొప్పి అందరిలో ఒకేలా ఉండదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని తెలియజేశారు. పెయిన్ కిల్లర్‌ల సాయంతో కొంతమందిలో నొప్పి తగ్గిపోతుందని చెప్పడాన్ని చూస్తే సెలవుల మంజూరుపై బీజేపీ సర్కార్ ప్రతికూలంగా ఉన్నదని అర్థం అవుతున్నది. కాగా, కేంద్ర మంత్రి వ్యాఖ్యలను ఎమ్మెల్సీ కవిత ఖండించారు. రుతుక్రమ సెలవును తిరస్కరించడమంటే.. అసంఖ్యాక స్త్రీలు భరించే జీవసంబంధమైన నొప్పిని విస్మరించడమేనని చెప్తూ మహిళా లోకం తరఫున గళం వినిపించారు.

రుతుక్రమం.. మహిళల జీవిత క్రమంలో ఒక భాగం. సుమారు పన్నెండేండ్ల బాలికల నుంచి 50 ఏండ్ల మహిళల దాకా ప్రతి నెల వారిలో ఇది సాధారణంగా జరిగే ఓ ప్రక్రియ. సుమారు 5 రోజుల పాటు ఇబ్బందులు తప్పవు. ఆ సమయంలో మహిళలు పాటించాల్సిన శుభ్రత గురించి ప్రభుత్వాలతో పాటు ఎన్జీవోలు, సంస్థలు బాలికలకు అవగాహన కల్పిస్తూనే ఉన్నాయి. అందుకనుగుణంగా 2014 నుంచి ఏటా మే 28న అంతర్జాతీయ రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. జర్మనీకి చెందిన వాష్ యునైటెడ్ సంస్థ దీన్ని మొదటిసారిగా ప్రతిపాదించింది.స్త్రీల జీవితంలో ప్రత్యేకమైన ఈ సమయంలో వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్ వినిపిస్తున్నది. ఈ అంశంపై స్పెయిన్ ఇప్పటికే చట్టాన్ని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. మూడు నుంచి ఐదు రోజుల పాటు సెలవు తీసుకునే వెసులుబాటు అక్కడి మహిళలకు ఉంది. మన దేశంలోనూ కేరళ ప్రభుత్వం విద్యార్థినులకు ఊరట కలిగించే నిర్ణయం తీసుకున్నది. ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు రుతుక్రమం సమయంలో సెలవు తీసుకునే వెసులుబాటును ఆ రాష్ట్ర సీఎం పినరాయి విజయన్ కల్పించారు.కేంద్ర మంత్రి వ్యాఖ్యలపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. సెలవు ఇవ్వడాన్ని తప్పుబట్టడం వివక్ష అవుతుందా? సెలవు ఇచ్చి మహిళలను ప్రత్యేకంగా చూడటం వారి పట్ల వివక్ష అవుతుందా? అనేది ఎవరూ తేల్చుకోలేకపోతున్నారు. రుతుక్రమం సమయంలో సెలవు మంజూరు చేయడమనేది లింగ వివక్ష కిందికి వస్తుందని పలువురు వాదిస్తున్నారు. 'సమానత్వం అనేది సారూప్యత కలిగిన వ్యక్తులను ఒకేలా ట్రీట్ చేయడం' అనే అరిస్టాటిల్ సూత్రాన్ని ఈ వర్గం వారు ఉదహరిస్తున్నారు. 'ఒకే దగ్గర పని చేయడమే' మహిళలు, పురుషుల మధ్య సారూప్యత అని ఈ వర్గం వారు అనుకుంటూ ఉండొచ్చు. కానీ, మహిళలు, పురుషులు వేర్వేరు అనే అసలు విషయాన్ని వారు మర్చిపోతున్నారని మరో వర్గం వారు చెప్తున్నారు. సమానత్వం అనేది సమాన అవకాశాలు, ప్రోత్సాహం, బహుమానాలు తదితర విషయాల్లో ఉండాలని మరో వర్గం వాదన. స్త్రీ, పురుషులు సమానమేనని అనుకుంటే.. మహిళలు మాత్రమే నొప్పిని ఎందుకు భరించాలని ప్రశ్నిస్తున్నారు.



## పల్లవివాహ దినోత్సవం క్రిస్మస్ పండుగ సందర్భంగా... అనాధ వృద్ధులకు పళ్ళు బ్రెడ్ పంపిణీ



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలోని సోమవారం రోజు జనగామ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో జనగామ శాసనసభ్యులు, విద్యావేత్త, గౌరవనీయులు పల్లా నీలిమ రాజేశ్వర్ రెడ్డి వివాహ దినోత్సవం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జనగామ టిఆర్ఎస్ నాయకులు ఆశ్రమంలోని అనాధ వృద్ధులకు దాదాపు 30 మందికి పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగామ ఆశాజ్యోతి, విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులు గా తీర్చిదిద్దుతు, అలాగే నీలిమ ఆసుపత్రిలో ఎంతో మంది పేదవారికి ఉచితంగా వైద్యం అందిస్తున్న ఆదర్శ దంపతులు శ్రీ పల్లా నీలిమ రాజేశ్వర్ రెడ్డి దంపతులు అనేక వివాహ దినోత్సవాలు జరుపుకోవాలి అని పెద్దలు ఆశీర్వదించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తిప్పారపు విజయ్ కుమార్, జిట్టా శ్రీశైలం యాదవ్, మామిడాల రాజు, పానుగంటి ప్రవీణ్ కుమార్, దేవునూరి సతీష్ ,పులి భరత్ కుమార్, ముసిపట్ల క్రాంతి కుమార్, ఎండీ అబ్దుల్ పాల్గొన్నారు.

## సద్గురు బాబా జన్మదినోత్సవ సందర్భంగా అభినందనలు తెలిపిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి







**కోదాడ అక్షిత ప్రతినిధి**

సద్గురు బాబా జన్మదినోత్సవ సందర్భంగా హైదరాబాద్ తన నివాసంలో ఈరోజు రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి శాలువా బొకేతో ఘనంగా సత్కరించారు స్వీట్ తినిపించిన అనంతరం భాభా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మధు యాష్కి నాగార్జునసాగర్ మాజీ ఎడమ కాలువచైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగవీటి రామారావు మాజీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ జబ్బర్ బాయ్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు తదితరులు బాబాను ఘనంగా సత్కరించారు.

## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఆ ప్రభువైన దేవుడు ఏసుక్రీస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈ పండుగను అందరూ చాలా సంతోషంగా జరుపుకోవాలని సుఖ సంతోషాలతో మీరు మీ పిల్లలతో ఆనందంగా ఉండాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.

**రాష్ట్రస్థాయి 6వ పారా అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్**

గరిడేపల్లి అక్షిత న్యూస్.

పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 27 బుధవారం హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలొ తెలంగాణ రాష్ట్ర 6వ పారా అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్ ను అంతర్జాతీయ క్రీడాకారులు రాగుల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనట్లు సంఘం సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రటరీ అమరవరపు సైదులు అన్నారు. ఈ రోజు గరిడేపల్లి లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రన్నింగ్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలింగ్ త్రో, లాంగ్ జంప్, హై జంప్, విభగాల్లో క్రీడాపోటీలు నిర్వహించ్చునట్లు సైదులు తెలిపారు.క్రీడలకు హాజరయ్యే దివ్యాంగ క్రీడాకారులకు ఉచిత భోజనం,టీ షర్ట్, అకామినేషన్ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబడుచిన దివ్యాంగులను గోవాలో జరిగే 22వ జాతీయ క్రీడాలకు ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఆ సినిమా ప్రేక్షకులతో కలిసే చూస్తానంటున్న నిత్యామీనన్

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్‌కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిట్కల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్.ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్

# గుండె గల్లంతే..

రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని రెండో గీతం 'గల్లంతే..' ఈ నెల 27న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆదివారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. మనసుకు హత్తుకునే మెలోడీగా ఈ పాట సంగీత ప్రియులను అలరిస్తుందని, ప్రణయ భావాలకు అద్దం పడుతుందని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో రవితేజ భిన్న కోణాలున్న పాత్రలో కనిపిస్తాడని, యూనిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందని నిర్మాత పేర్కొన్నారు. అనుపమ పరమేశ్వరన్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల, ప్రణీత పట్నాయక్, అజయ్‌ఘోష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ ఘట్టమనేని, కమిల్ ప్లాకి, కర్మ్ చావ్లా, సంగీతం: డేవ్ జాంద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ఎడిటింగ్, దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని.





# నిరర్థకమైన ఆస్తుల్ని అమ్మేసే పనిలో..

ఒక్కోసారి ఎటువంటి ఇబ్బందులూ లేకపోయినా ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు తలెత్తుతుంటాయి. శ్రీదేవి తనయ జాన్వీకపూర్‌కి ఇప్పుడు అలాంటి పరిస్థితే తలెత్తింది. ముంబయిలోని ఖరీదైన ప్రాంతమైన ఆంధేరీలో జాన్వీకీ, ఆమె చెల్లెలు ఖుషీకీ, ఆమె తండ్రి బోనీ కపూర్‌కి ఉమ్మడి ఆస్తిగా నాలుగు ఫ్లాట్స్ ఉన్నాయి. వాటిని శ్రీదేవి ఫ్యామిలీ 12కోట్ల రూపాయాలకు అమ్మేసింది. వీటిలో 1870 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన రెండు ఫ్లాట్స్‌ని సిద్ధార్థ్ నారాయణ్, అంజు నారాయణ్ అనే వ్యక్తులు దక్కించుకోగా, 1614 చదరపు అడుగుల విస్తీర్ణం గల మరో రెండు ఫ్లాట్స్‌ని ముస్కాన్ బహిర్యాణి, లలిత్ బహిర్యాణీ దక్కించుకున్నారు.



# మంగళూరులో భీమా

గోపీచంద్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'భీమా'. ఏ.హర్ష దర్శకత్వంలో శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా తాజా షెడ్యూల్ ఆదివారం నుంచి మంగళూరులో మొదలైంది. హీరో గోపీచంద్‌తో పాటు ఇతర ముఖ్య తారాగణం పాల్గొంటున్నారు. మంగళూరులోని దట్టమైన అడవిలో ఓ పాటతో పాటు యాక్షన్ ఘట్టాలను తెరకెక్కించబోతున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించే అన్ని అంశాలుంటాయి. అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కిస్తున్నాం.



# రెడ్ చెర్రీలా ఊరిస్తున్న మలైకా అరోరా..

## అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా దివ్యాంగులకు స్వీట్లు, ఫలాలు పంచిన స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి**

సోమవారం భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని జాతీయ సుపరిపాలనా దినోత్సవం గా జరుపుకుంటున్నాము ఈ సందర్భముగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ శాంతినికేతన్ ( మానసిక వికలాంగుల ) పాఠశాలలో దివ్యంగులకు స్వీట్స్, ఫలాలను బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మరియు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి , పార్టీ డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలిశ్వర్, పార్టీ నాయకులు శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీధర్ రావు,శరత్ కుమార్, పవన్ కుమార్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రవిశంకర్, పిట్ట శ్రీనివాస్ రెడ్డి ,చందు, శివ శంకర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కాంతారావు, వెంకట్ రెడ్డి, కామేష్, మధు, ఉమా శంకర్, గోపి, రాజు, కిషోర్, విజయ్, భాను, ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 99 వ వార్షికోత్సవాలు




**వరంగల్, అక్షిత బ్యూరో:**

దేశ సంపద ప్రజలందరికీ చెందాలని, అంతరాలు లేని సమాజ నిర్మాణానికి సిపిఐ 99 సంవత్సరాలుగా ఈ దేశ ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందాలని సుదీర్ఘ కాలంగా పోరాటాల నిర్వహిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపెల్లి శ్రీనివాసరావు అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) 99వ వార్షికోత్సవాలను వరంగల్ నగరంలోని మార్కండేయ నగర్ లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో శాఖ కార్యదర్శి ఎండి అక్బర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ సిపిఐ సమా సమాజ స్థాపన కోసం అంతరాలు లేని నవ సమాజ నిర్మాణం కొరకు 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ పుట్టిందని, దేశవ్యాప్తంగా దున్నేవానికి భూమి కావాలని భూ పోరాటాలు నడిపి పేదలకు లక్షలాది ఎకరాలు భూమి పంచిందని అన్నారు. కుల,మత తత్వానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా శాంతి కోసం దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచిందన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో నైజాం వెట్టిచాకిరి బానిసత్వం వ్యతిరేకంగా దొరల గడీల నుండి 3వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచి 4,500 మంది సీపీఐ నాయకులు కార్యకర్తలు రక్త తర్పణం చేసారని అన్నారు. జిల్లాలో భారీ పరిశ్రమలు నెలకొల్పాలని, ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించుటకు కృషి చేయాలని, యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం విద్య వైద్యం అందించాలని, అండర్ డ్రైనేజీ దేవాదుల ప్రాజెక్టు అసంతృప్తిగా మిగిలి ఉన్న దాన్ని పూర్తి చేయుట కు పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే. బాష్ మియా, ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్,సహాయ కార్యదర్శి ఓర్సు రాజు యండి యాకుబ్ సుంకరి భవాని యండి నవంబి నల్ల తీగల కుమార్ జెట్టి విజయలక్ష్మి దూమాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చేర్యాల,డిసెంబర్ 25 అక్షిత ప్రతినిధి:**



క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని చేర్యాల పట్టణ, గుంటూరు పల్లి మరియు మండలానికి చెందిన ఆకునూరు పెద్దిరాజుపేట ముత్యాల చుంచనకోట తదితర గ్రామాల్లోని చర్చిలను వివిధ రంగులతో సుందరీకరణ చేసి,రకరకాల దీపాల కాంతులతో క్రీస్తు సిలువలను చర్చి ద్వారాలను చక్కగా అలంకరించినారు. డిసెంబర్ 25 క్రీస్తు జన్మించిన రోజు కావున, భక్తిశ్రద్ధలతో పాస్టర్లు,భక్తులు పిల్లలు పెద్దలు నూతన వస్త్రాలను ధరించి సకాలంలోనే చర్చిల మందిరాల వద్దకు వందలాది మంది చేరుకోగా, పాస్టర్లు ప్రార్థనల నిర్వహించి, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అనంతరం యేసయ్యను స్మరిస్తూ కేక్ కట్ చేసి స్వీట్లతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని సంఘ సేవకులు బ్రదర్,అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో షాలేం ప్రార్థన మందిరం లో ప్రత్యేక ప్రార్థనలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపిన అనంతరం కేకు కట్ చేసి స్వీట్లను పంపించేసినారు.ఈ ప్రార్థన మందిరానికి సుమారు150 మంది భక్తులు పాల్గొన్నారు.



# రబీ రంది తీరేదెలా....

### రైతుబంధుకు రైతుల ఎదురుచూపులు...

### డిసెంబర్ 3 తర్వాత రైతుల ఖాతాల్లోకి నేరుగా రైతుబంధు అన్నా కాంగ్రెస్ ప్రభుత్వం 2024 25 తారీఖు వచ్చిన వేసేలా లేదు..

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**




మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి మాట్లాడుతూ రైతు బంధు కోసం రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఇప్పటివరకు ఎకరంలోపు భూమి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లోనే రైతుబంధు సొమ్ము జమ అయ్యింది. 9.44 లక్షల ఎకరాల్లో రైతులు ఇప్పటికే యాసంగి పంటలు సాగు చేశారు. అందులో 1.47 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. మరో 38 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేసేందుకు పనులు జరుగుతున్నాయి. దీంతో రైతులకు పెట్టుబడి ఖర్చులకు డబ్బులు అవసరమవుతాయి. ఈ కీలకమైన సమయంలో సొమ్ము పడకపోతే ప్రైవేట్ అప్పులే శరణ్యమని రైతుల ఆందోళన చెందుతున్నారు.ఈనెల 12 నుంచి రైతుబంధు ప్రక్రియ ప్రారంభం కాగా, ఎకరాలోపు భూమి ఉన్న రైతుల్లో అది కూడా కొందరికే సొమ్ము పడింది. వాస్తవంగా రోజుకో ఎకరా చొప్పున మొదటి రోజు ఎకరా వరకు, రెండో రోజు రెండెకరాలు... ఇలా రోజుకు ఎకరం చొప్పున గతంలో ఇచ్చేవారు. అలాగే ఇస్తామని అధికారులు కూడా చెప్పారు. కానీ ఎకరాకు మించి భూమి ఉన్న వారికి పెట్టుబడి సాయం అందలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు.

మొత్తం రైతుబంధు లబ్దిదారులు 68.99 లక్షలు: అధికారంలోకి రాగానే రైతుబంధు సొమ్ము అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించింది. ఆ ప్రకారం రైతుబంధు సొమ్ము జమ ప్రక్రియ ప్రారంభమైంది. అది ఎకరాలోపు కొందరికి మాత్రమే ఇచ్చి నిలిచిపోయింది. మిగిలిన వారికి సొమ్ము పడలేదు. మొత్తం రైతుబంధు లబ్దిదారులు 68.99 లక్షలున్నారు. వారందరికీ కలిపి రూ.7,625 కోట్లు చెల్లించాలి. ఎకరాలోపు ఉన్న రైతులు 22.55 లక్షల మంది ఉన్నారు. వారికి రూ. 642.57 కోట్లు చెల్లించాలి. ఇప్పటివరకు ఎకరాలోపున్న వారి లో సగం మందికే రైతుబంధు వచ్చింది.మొత్తంగా చూస్తే రైతుబంధు కోసం ఇంకా దాదాపు 58 లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్నారని వ్యవసాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. నిధులు లేకపోవడం వల్లే రైతుబంధు ఆలస్యమవుతుందని అధికారులు అంటున్నారు. ఈ నెలాఖరుకైనా ఇస్తారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఇదిలాఉంటే రైతులకు బ్యాంకులు రుణాలు కూడా ఇవ్వడం లేదు. గత పంటల రుణమాఫీ పూర్తికాకపోవడం, ఇంకా పెండింగ్‌లో ఉండటంతో బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు.

**కొత్త రుణమాఫీపై కసరత్తు...**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఒకేసారి రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో రైతులు కూడా దానికోసం ఎదురుచూస్తున్నారు. దీనిపై మార్గదర్శకాలు ఖరారు చేయాలని ప్రభుత్వం వ్యవసాయశాఖకు విన్నవించినట్టు తెలిసింది. గత రుణమాఫీ మార్గదర్శకాల ప్రకారమే నడుచుకుంటారా? లేక కొత్తగా అదనపు నిబంధనలతో ఏమైనా మార్పులు చేర్పులు చేస్తారా అనేది తేలాల్సి ఉంది.

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు అధికారులు సిద్ధంగా ఉండాలి





### కార్యక్రమాలు నిర్వహణకు ప్రత్యేక అధికారుల నియామకం, పకడ్బందీగా చర్యలు

### జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ఆరు గ్యారంటీల అమలు కోసం ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6 వరకు సంబంధిత అర్హుల నుండి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని అందుకోసం జిల్లా వ్యాప్తంగా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య... సోమవారం నాడు, జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ) పర్మార్ పింకేశ్ కుమార్,సుహాసిని, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలను నియమించి, మహాలక్ష్మి , గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు (ఆరు గ్యారెంటీ)ల కోసం ఉదయం, 8 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు, రెండు ధాపాలుగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు, ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని, జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు,దరఖాస్తుదారుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారికి కావలసిన కుర్చీలు, టెంట్లు, త్రాగునీరు, మహిళలకు పురుషులకు వేరువేరుగా క్యూలైన్లల్లు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు,ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ఒకరోజు ముందు ప్రతి గ్రామాలలో, వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు,ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ముందు ప్రభుత్వ సందేశం వినిపించి కార్యక్రమాలను ప్రారంభించాలన్నారు,గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ పట్టణ స్థాయిలో వార్డు ఆఫీసులలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు, కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు,దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో అనిల్ కుమార్, సిపిఓ ఇస్మాయిల్, డి ఆర్ డి ఓ మొగులప్ప, డిపిఓ రంగాచారి, జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, డిఎస్ఓ రోజా రాణి, బిడబ్ల్యుఓ జయంతి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు,

## సమానంగా రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని అఖిలపక్షం నాయకుల రాస్తారోకో

**చేర్యాల,డిసెంబర్ 25 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలో సమానంగా రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని అఖిలపక్ష నాయకుల డిమాండ్, సోమవారం అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండ్ వద్ద జనగాం- సిద్దిపేట రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, బీజేపీ జిల్లా కార్యదర్శి బూరు సురేష్ గౌడ్, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరన్న, ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదగిరి, బీఎస్పీ మండల అధ్యక్షులు బుట్టి బిక్షపతి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణలు మాట్లాడుతూ, చేర్యాల పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని, చేర్యాల పట్టణ పరిస్థితులను బిల్డింగ్ యజమాను అభ్యర్థను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసిన తర్వాతనే రోడ్డు విస్తరణ పనులు జరిపాలని నిబంధన ఉన్నప్పటికీ, ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఒక సైడు 38 వేరే సైడు 46 ఫీట్లు మార్కింగ్ చేస్తూ రోడ్డు కాంట్రాక్టర్లు, మున్సిపల్ కమిషనర్, కుమ్మక్కై ఇష్టారాజ్యంగా మార్కింగ్ చేస్తూ రోడ్డు తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రోడ్డు కాంట్రాక్టు అధికారులు రోడ్డు వెడల్పులో నిబంధనలు పాటించి ఇరువైపులా సమానంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణ రెడ్డి, అఖిలపక్ష నాయకులు పోతుగంటి రాందాస్, ఈరి భూమయ్య, ముస్త్యాల రాజేష్, రాళ్లబండి నాగరాజు, పోలోజు శ్రీహరి, జంగిలి యాదగిరి వైశ్య సంఘం అధ్యక్షులు నీల శివకుమార్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు శేరి బాలనారాయణ, వైశ్య యువజన సంఘం అధ్యక్షులు అయిత సంపత్ కుమార్, మరియు మాజీ ఉపసర్పంచ్ మంచాల కొండయ్య, పట్టణ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిమ్మల నవీన్ రెడ్డి





**అక్షిత న్యూస్ మాడుగులపల్లి :**

మండలంలోని ఇస్కబావిగూడెం, తోపుచర్ల, సీత్యతండా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం కేకు కట్ చేసి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నవీన్ రెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండాలన్నారు.ఈ క్రిస్మస్ అందరి జీవితాలలో వెలుగు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ , బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సీతారాం రెడ్డి,ఉపసర్పంచ్ పుట్టబిక్షంగౌడ్, వార్డ్ మెంబర్ సుందర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు వల్లపుదాస్ చంద్రశేఖర్, రాచూరి ప్రశాంత్, ఎలిజాల అఖిల్, తెనాలి సందీప్ రెడ్డి, మంచికంటి సాయిరెడ్డి, జాహిద్ ఖాన్, నిమ్మలసతీష్ రెడ్డి, వల్లదాసు ప్రవీణ్, గోలి మదన్, గోలి సిద్దు, పాస్టర్ సురేశ్, మేడి ప్రవీణ పాల్గొన్నారు.

## వేములవాడలో భక్తుల రద్దీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.వరుస సెలవులు అందునా సోమవారం కావడంతో సమ్మక్క జాతరకు ముందు ఎములాడ రాజన్న సన్నిధికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు.బిస్వామివారి దర్శించుకోవ డానికి భక్తులు క్యూలైన్లలో కిక్కిరిసిపోయారు. దీంతో రాజన్న దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతు న్నది. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భాలయంలో ఆర్జిత సేవలను అధికారులు రద్దుచేశారు.వేములవాడలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా చర్యలు తీసు కుంటున్నారు. భద్రాచలం వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో మూడో రోజైన సోమవారం ముత్తంగి అలంకారంలో సీతారాముల వారు భక్తులకు దర్శనమి స్తున్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## మనుస్మృతి దగ్ధం చేసిన కెవిపిఎస్



వార్త 4లో

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 26 డిసెంబర్ 2023 | పేజీలు : 8

# త్యాగం, మానవత్వం కలబోతే క్రీస్తు

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

"త్యాగం, మానవత్వం కలబోతే యేసుక్రీస్తు అన్నారు రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రాఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి" ప్రపంచంలో నిజం కోసం, ప్రజలకోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధపడిన త్యాగమూర్తి యేసుక్రీస్తు అని అయన అన్నారు.



వార్త 3లో



## నాటక రంగాన్ని యువత అందిపుచ్చుకోవాలి

వార్త 8లో



## ఘనంగా మను సంస్కృతి దహన కార్యక్రమం

వార్త 8లో



## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు అధికారులు రెండు రోజులలో ఏర్పాట్లు పూర్తి చేయాలి...

వార్త 5లో

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కేఏ పాల్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ మర్యాదపూర్వకంగా సోమవారం ఉదయం కలిశారు. జనవరి 30వ తేదీన హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ పీస్ సదస్సుకు హాజరు కావాలని రేవంత్ రెడ్డిని పాల్ ఆహ్వానించారు. ఇందుకు కావాల్సిన అనుమతులను మంజూరు చేయాల్సిందిగా పాల్ సీఎంను కోరారు. దీనిపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారని పాల్ తెలిపారు. ఈ ప్రపంచ శాంతి సదస్సుకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు నాయకులను ఆహ్వానించినట్లు కేఏ పాల్ పేర్కొన్నారు. ఈ సదస్సుకు పలు దేశాల నుంచి వేల మంది హాజరవుతున్నట్లు పాల్ వెల్లడించారు.





## అన్నదానం మహాదానం

వార్త 2లో



## బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

వార్త 8లో

# త్యాగం, మానవత్వం కలబోతే క్రీస్తు





## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

"త్యాగం, మానవత్వం కలబోతే యేసుక్రీస్తు అన్నారు రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రాఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి" ప్రపంచంలో నిజం కోసం, ప్రజలకోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్దపడిన త్యాగమూర్తి యేసుక్రీస్తు అని అయన అన్నారు. ఇవ్వాలా క్రిస్మస్ సందర్భంగా నల్గొండ పట్టణంలోని సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చి, క్లాక్ టవర్ సెంటర్లో గల బాప్టిస్ట్ చర్చి, సీబీసీ చర్చ్ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో కలిసి ఆయన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, - 27 సంవత్సరాలుగా నగరంలోని చర్చిలతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. తనపై ప్రేమతో ఆదరించిన క్రైస్తవ బంధువులకు నా ప్రత్యేక ధన్యవాదాలు. ఇందిరమ్మ రాజ్యంలో సర్వమతాలకు సమాన గౌరవం, గుర్తింపు ఉంటాయని ఆయన అన్నారు. సమానత్వం నిండిన సంక్షేమరాజ్యమే ఇందిరమ్మ రాజ్యమని.. క్రిస్టియన్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని ఆయన అన్నారు. - ప్రార్థనలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ తో పాటు 2024 రాబోయే నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు ఆశీస్సులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు..చర్చి పునరుద్ధరణలో భాగంగా ఉన్న సమస్యలను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ ఇన్నోవేటివ్ స్కూల్ లో జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్నారు.రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడినందున సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఉంచుతామని ఆయన అన్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల అమలు పథకాన్ని అమలుపరచడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ పౌర సేవలలో భాగంగా ప్రజా పరిపాలన అందిస్తామని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ పాలన చేరువ చేయడానికి ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ పాటిల్ కేశవ్ పాటిల్, ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి స్పీకర్ పండు ప్రేమ్ కుమార్, పాస్టర్ సతీష్ చంద్రదాస్, ప్రెసిడెంట్ సి.ఎస్ క్రిస్టఫర్, చర్చ్ ప్రతినిధులు అప్షాలుమ్, కృపానందం, ఆనంద్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరిలో క్రైస్తవ మత పెద్దలు మంత్రికి ఆశీర్వచనాలు అందచేశారు. అనంతరం క్లాక్ టవర్ సెంటర్లో నిర్మాణంలో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పనులను రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6 కోట్ల 25 లక్షల రూపాయల తో నిర్మితమవుతున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను విఐపి గెస్ట్ హౌస్ గా తీర్చిదిద్దాలని ఇంజనీర్లను ఆదేశించారు. అంతేగాక ఎంట్రెన్స్ గేట్ పెద్దగా ఉండేటట్లు చూడాలని ఆయన తెలిపారు. గెస్ట్ హౌస్ నిర్మాణం ఎనిమిది నెలలో పూర్తి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను కోరారు.

# వృద్ధులకు పండ్ల పంపిణీ



**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లా బొల్లేపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మా జీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన పురస్కరించుకొని బొల్లెపల్లి గ్రామంలో వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్ వాజ్పేయి చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధరణికోట నరసింహ, శేఖర్ స్టాలిన్ కే శేఖర్ బాలకృష్ణ వెంకటేష్ మల్లేష్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జయంతి సందర్భంగా మిర్యాలగూడ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో సోమవారం బిజేపి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిల్లంచర్ల అభి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాస్ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దమ్మ వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిలుకూరి శ్యామ్, బంటు గిరి, ఎడ్ల రమేష యువమోర్చా పట్టణ నాయకులు నవీన్ అశోక్ సాయి నరేష్ పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలంచర్ల అభి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి పార్టీలోనే కాదు వారు నమ్మిన వాళ్లు పాటించిన సిద్ధాంతాన్ని బిజేపి కార్యకర్తలు ఎన్నడూ మరవరు అంత్యోదయ దేయంగా పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ ఉంటాం మా ఊపిరి ఉన్నంతవరకు అటల్జీ ఆశయ సాధన కోసమే పోరాడుతామని తెలిపారు.

# ప్రజల వద్దకు ప్రజా పాలన..కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా పాలనను ప్రజల వద్దకు తీసుకువెళ్లేలా ఆర్ఎంపీ డాక్టర్లు కృషి చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.సోమవారం నాడు అద్దంకి బైపాస్ మిర్యాలగూడ రోడ్ లో గల గ్రామీణ సుశృత వైద్యుల సంఘ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సుశృత గ్రామీణ వైద్యుల సంఘం 17వ వార్షికోత్సవ మహాసభకు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన రావడానికి మద్దతు ఇచ్చిన ఆర్ఎంపీ డాక్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్ల ప్రాముఖ్యము గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైనది అన్నారు. గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్యం అందించడంతోపాటు ముఖ్య%శీ%గా డెలివరీలు, పాముకాటు, తీవ్ర జరాల బారిన పాడిన రోగులకు ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రులకు సిఫారసు చేస్తారు. అలాంటి వారిని గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు. అందుకోసం ఆర్ఎంపీల సమస్యల పరిష్కారం బాధ్యత తనే స్వీకరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ సంస్థ వైద్య సంఘ భవన పునర్నిర్మాణ పనులు పూర్తి చేయిస్తానని అందుకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన అన్నారు. అంతేగాక రిటైర్డ్ ఆర్ఎంపీలకు పదివేల స్టైఫండ్ హెల్త్ కార్డు ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన మా ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రవేశపెట్టి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఈ చదవకాశాన్ని ఉపయోగించుకొని మహిళలు గుడికి, బడికి, బజారుకు తమ సొంత గ్రామాలకు ప్రయాణించి ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన వెల్లడించారు. అదేకాక ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచి పేద ప్రజలకు వైద్యం అందేలా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ఆరోగ్యశ్రీ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మొదలగు పథకాలను సంపూర్ణంగా అందిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 28 నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరిస్తామని, మా ప్రభుత్వము రచ్చబండ పెట్టి ప్రజలకు పథకాలను అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నల్లగొండని నా యొక్క సొంత ఇల్లులా భావిస్తున్నానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.అనంతరము గ్రామీణ సుస్త్ర వైద్యుల సంఘం ప్రతినిధులు మంత్రిని శాలువా మెమెంటులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి గోగిరెడ్డి నరసింహారెడ్డి, రాష్ట్ర ప్రతినిధులు నేతి రాజేశ్వరరావు, పొనుగోటి హనుమంతరావు, దాసోజు సత్యనారాయణ చారి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలంలో కంటైనర్‌తో కబ్జా

## సెలవు దినాలు వచ్చినయంటే కబ్జారాయులకు పండగే...

## ప్రభుత్వ స్థలాలకు కబ్జాలకు పాల్పడితే.చర్యలు ఇవి.?



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

గండి.మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు కాపాడటంలో రెవెన్యూ అధికారులు విఫలమై పోతున్నారని విమర్శలు బలంగా. వినిపిస్తున్నా. చర్యలు చేపట్టకపోవడం.పలు అనుమానాలకు తావిస్తుందని. బహదూర్ పల్లి సర్వేనెంబర్ 131 ప్రభుత్వ స్థలంలో సూచిక బోర్డు ప్రక్కనే ఉన్న.కంటైనర్ తో దర్జాగా.కబ్జాకు ప్రయత్నం. చేశారు. రెవెన్యూ.అధికారులు.కబ్జాదారులతో ముల కత్తైనట్టేనా..? తప్పుడు సర్వేలతో గతంలో. రెవెన్యూ అధికారులు.131 సర్వేనెంబర్ భూమిలో వేరే విధానంగా.సర్వేచేసి కబ్జాదారులకు సహకరిస్తున్నట్లుగానే ఉందిని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.ఏ ఆర్ సాదు యాదవ్. బహదూర్ పల్లి తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గతంలో 131 సర్వే నెంబర్. లో మూడుసార్లు కూల్చివేతలు చేపట్టిన మళ్లీ కబ్జాలుకు తెగబడుతున్నారు. ఎలాంటి చర్యలు కేసులు లేకపోవడం గమనారం..? ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు 131 సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలం న్యాయపరంగా పరిశీలన చేసి.కబ్జాలకు పాల్పడకుండా హద్దులు ఏర్పాటు చేసి పెన్షన్ వేయాలని అధికారులను కోరుతున్నామని అన్నారు.

# మంత్రి తుమ్మలను సత్కరించిన మున్నూరుకాపు నేతలు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మున్నూరుకాపు ప్రముఖులు ఘనంగా సత్కరించారు.ఖమ్మం నియోజకవర్గం నుంచి ఘన విజయం సాధించిన ఆయన సోమవారం క్యాంపు కార్యాలయంలోకి అధికారికంగా అడుగిడారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు సంఘం ప్రముఖులు పొదిల రవికుమార్ కొత్త సీతారాములు తాళ్లూరి హన్మంతరావు సముద్రాల శ్రీనివాసరావు సంపటి నర్సింహారావు గంగిశెట్టి శ్రీనివాసరావు శిరంశెట్టి వేణు జమ్మిశెట్టి నిరంజన్ సూరయ్య పండు కమటం నరేష్ తదితరులు మంత్రి తుమ్మలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.వారు మంత్రికి తలపాగా చుట్టి శాలువాలతో సత్కరించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ




**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండలం కోదండరామపురం గ్రామంలోని నిరుపేద అయిన పక్షవాతంతో ఆరోగ్యం క్షీణించిన ఆకారపు లింగయ్య కు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి బియ్యం నిత్యవసర సరుకులు అందించనైనది. ఈ కార్యక్రమంలో కోదండరాంపురం గ్రామ సర్పంచ్ వెన్న రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిరుపేదలైన ఆరోగ్యం క్షేనించిన పేదలకు లయన్స్ క్లబ్ సేవలందించడం సేవాభావంగా ముందుండి క్లబ్ ఇలా సేవలందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఇలా నిరుపేదలకు సేవలు అందించడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిలకర రామస్వామి జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు జి రంగారెడ్డి వి లక్ష్మారెడ్డి ఎం బిక్షం సైదులు శ్రీను గ్రామ యువకులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్




వరంగల్, అక్షిత బ్యూరో: క్రిస్మస్ సందర్భంగా వరంగల్ లోని మన్నా చర్చ్ లో జరుగుతున్న వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్..ఈ సందర్భంగా నన్నపునేని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రజలందరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు వస్కుల బాబు,సుంకరి శివ,బిఆర్ఎస్ నాయకులు మోడెం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# వెలిదండలో ఘనంగా క్రిస్మస్ వేడుక

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

మండలంలోని వెలిదండలో పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఆ సంస్థ అధ్యక్షులు పాస్టర్ జె జె సామ్యూల్ సన్ నిర్వహణలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ క్రిస్మస్ సందేశం అందించారు. అంతేకాక క్రిస్మస్ కేక్ కటింగ్, క్యాండిల్ లైట్ సర్వీస్ ను ఎంతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెనుయేలు సంఘాల నుండి వచ్చిన చిన్న పిల్లలు, యూత్ వారి యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం యేసుక్రీస్తు జననానికి సంభందించిన సందేశాన్ని పాస్టర్ శామ్యూల్ సన్ అందించారు. ఈ క్రిస్మస్ కార్యక్రమానికి సహకరించిన సంఘ పెద్దలకు, సంఘ నాయకులకు పలువురు పాస్టర్లు, క్రైస్తవ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, స్టీవెన్ పాల్, వీరస్వామి, పురుషోత్తం, ఇమ్మానియేలు, రాజు, నాగరాజు, జయమ్మ, గ్లోరీ, లుకా తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి.మహా పడి పూజ లోబిఆర్ఎస్ నేత...

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ పురపాలక పరిధి 27వ వార్డు దుందిగల్ తండా.టూలోని సోమవారం. గ్రామ సభ్యులు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ.ఈ సందర్భంగా. మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్ నాయక్.పాక్స్ డైరెక్టర్ జీతయ్యా, నాయకులు రవీందర్ నాయక్, కుత్బుల్లాపూర్ బి ఆర్ఎస్వి. వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ నాయక్, రోషన్ నాయక్, శ్రీశైలం, నరేష్, రమేష్, మోర హరీష్, అయ్యప్ప స్వాములు, పాల్గొన్నారు..



## యేసు క్రీస్తు భోదనలు ప్రపంచాన్ని ప్రభావితం చేసాయి...

## క్రీస్తు జీవనగమనం నేటి అందరికి ఆదర్శం..ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు

వరంగల్, అక్షిత బ్యూరో: క్రిస్టమస్ పండుగ సందర్భంగా వరంగల్ లేబర్ కాలనీలోని సిబిసి చర్చ్ లో ఘనంగా వేడుకలు జరిగాయి ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ శాంతి కరుణ,సేవాగుణం సహనం ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం నేటి అందరికి ఆదర్శనీయం,ఆచరణీయమన్నారు యేసు దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని,మానవత్వాన్ని చాటే యేసు క్రీస్తు బోదనలు ప్రపంచాన్ని ఎంతో ప్రభావితం చేసాయన్నారు ఆ యేసయ్య ఆశీస్సులతో కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుకున్నారుఈ సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీ మణులు పండుగ సంబురంగా జరుపుకోవాలని క్రిస్మస్ సందర్బంగా ప్రజలందరికి శు



భాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో డివిజన్ కార్పోరేటర్ ,చర్చ్ ప్రతినిధులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మనుస్మృతి దగ్ధం చేసిన కెవిపిఎస్

## రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనుస్మృతిని తిరిగి ప్రవేశపెట్టడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లు కుట్రలు

## కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరుశురాములు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆర్ఎస్ఎస్ రిమోట్ కంట్రోల్ తో పనిచేస్తున్న కేంద్ర బీజేపీ సర్కార్ రాజ్యాంగం రద్దుకు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ మనుషుల మధ్య ద్వేషాన్ని నింపి అనైక్యతను సృష్టించిన మనుస్మృతిని భావాలను ప్రతిఘటించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశు రాములు పిలుపునిచ్చారు సోమవారం మిర్యాలగూడ పట్టణం ఈదులగుడెం సెంటర్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి దహన దివాస్ కార్యక్రమం నిర్వహించి అమానవీయ మనుస్మృతి గ్రంథాన్ని దగ్ధం చేశారుఅనంతరం పరుశురాములు మాట్లాడుతూప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు మను అధర్మ శాస్త్రమే మూలమన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనన్న భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనస్మూర్తిని దేశంలో తిరిగి ప్రవేశపెట్టడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని మనస్మూర్తి భావజాలాన్ని మట్టిలో పాతరేసి రాజ్యాంగాన్ని ఎత్తిపట్టడానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగ రక్షకు లంతా ఏకమై బిజెపి మనువాద విధానాలను ఓడించా లని పిలుపునిచ్చారు కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లంపల్లి పాపారావు, సీనియర్ నాయకులు దున్న అచ్చాలు, అలవాల నరసింహా, ఎర్రబెల్లి సందీప్, ఎర్రబెల్లి రాములు, కత్తుల పాల్గొన్నారు.

# పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చేర్యాల (బచ్చన్నపేట),డిసెంబర్ 25 అక్షిత ప్రతినిధి:**

క్రిస్మస్ వేడుకల సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన సినాయ్ చర్చి లో సోమవారం రెవరెండ్ పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సినాయ్ చర్చి ప్రధానకాపరులు దైవజనులు రెవరెండ్ పిన్నింటి స్వామిదాస్ క్రిస్మస్ సందేశం అందించి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా నూతన సంవత్సరం 2024 లో ప్రజలందరికి మంచి జరగాలని లోక రక్షకుడైన యేసుక్రీస్తుకు ప్రార్థన చేశారు. అనంతరం సినాయ్ చర్చి లోని వృద్దాప్య మహిళలకు మరియు తల్లిదండ్రులను కోల్పోయిన ప్రేమసాగర్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన దుస్తువులను వారికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పిన్నింటి ఎస్తేర్ రాణి, పాస్టర్ సరోజనా రెడ్డి, శాడగొండ ఇమ్మానుయేల్ రెడ్డి, గోడిశల సుమ,గడిపె ఆశీర్వాదం, గొర్రె వికాస్,డార్విన్,గడిపె ప్రమోద్, గడిపె ప్రవీణ్,శ్రవణ్, మరియు చర్చి మెంబెర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ కమ్యూనికేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు.




**సిద్దిపేట డిసెంబర్ 25 అక్షిత న్యూస్.**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో బైరి అంజయ్య మినీ ఫంక్షన్ హాల్ లో మిషన్ కమ్యూనికేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. ప్రతి మనిషి నిత్య విద్యార్థి నే. ఎదో చేయాలి అనే తపన లక్ష్యం ఉండాలి.ఎదో ఒకటి నేర్చుకోవాలి అనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలి, నేను ఒక్కడినే బ్రతకాలి అని కాదు నాతో పాటు పది మంది కి సహాయం చేస్తా అనే శ్రీకాంత్ తపన కు హ్యాట్సఫ్ సాంకేతికతను అందిపుచ్చుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి, ఉద్యోగ ఇంటర్వ్యూ లు ఇతర ఇంటర్వ్యూ లో సమాధానం చెప్పలేక ఆందోళన చెందుతారు, సూటిగా చెప్పలేక... వ్యక్త పరచలేక కమ్యూనికేషన్ లేక తడపడుతాం అలాంటి తడపాటు లేకుండా ఉన్నత స్థాయి లో ఉండాలి కోణం శ్రీకాంత్ ఒక మంచి ప్రయత్నం చేస్తున్నాడు తాను చదువుకున్న చదువు నలుగురికి ఉపయోగ పడాలి. నేటి తరం విద్యార్థులకు ఉపయోగ పడాలని శ్రీకాంత్ చేస్తున్న ప్రయత్నం చాలా గొప్పది. చాలా మంది గొప్ప చదువులు చదువుతారు.. కానీ కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడం వల్ల వెనకబడి పోతున్నారు..సమాజంలో వస్తున్న మార్పులను ఆకలింపు చేసుకోవాలి. కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి మిషన్ కమ్యూనికేషన్ సంస్థ పేద విద్యార్థుల కు, ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే శిక్షణ కు అన్నిరకాలుగా సహకారం అందిస్తాం అని అన్నారు.

# పేద ప్రజలకి దుస్తుల పంపిణీ... డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

ములుగు జిల్లాలో ఉన్నటువంటి చింతకుంట గ్రామంలో ఈరోజు వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేద ప్రజలకి రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.రామకృష్ణ మాట్లాడుతూ మారుమూల గ్రామమైనటువంటి చింతకుంటలో కనీసం బస్సు సౌకర్యం కూడా లేకుండా ప్రజలు అక్కడ జీవనం కొనసాగిస్తున్నారు అని ఇక్కడి ప్రజలకి ఎవరికి ఏ సమస్యలు ఉన్న తమ వంతు సహాయం ఉంటుందని తొందరలోనే ఇక్కడ హెల్త్ క్యాంప్ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తానని రామకృష్ణ అన్నారు.రామకృష్ణ తండ్రి పెరుమాండ్ల భాస్కర్ సీనియర్ పాస్టర్ చేత డాక్టర్ రామకృష్ణ సహాయంతో ఉచితంగా ఒక చర్చి నీ నిర్మించి అక్కడ ప్రజలు బయటికి వెళ్లకుండా వారు కట్టించిన చర్చిలోనే ప్రార్థనలు చేసుకునేలా అవకాశం కల్పించారు. ప్రతి సంవత్సరం రామకృష్ణ చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా ఆ గ్రామంలో నివసిస్తున్న ప్రజలకి దుస్తులు మరియు అన్నిరకాలుగా సహాయం చేస్తారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ తల్లిదండ్రుల తో పాటు ట్రస్ట్ కు సంబంధించిన వారు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గోవుల కోసం పాతాళ గంగ పై పైకి ఎగిసి

**అదిలాబాద్/అక్షిత బ్యూరో:-**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ జై శ్రీరామ్ గోశాల వద్ద నీరుస్వయం గా ఉబికి వస్తు పశువుల దాహర్తి తీరుస్తుంది.వివరాల్లోకి వెళ్తే ఇచ్చోడా జై శ్రీరామ్ గోశాల నిర్వాహకులు గోశాల వద్దకు వచ్చే భక్తుల మరియు పనిచేసే వారికి ఉండడానికి చిన్న గది నిర్మాణం చేస్తున్నారు. నిర్మాణం కోసం మట్టి అవసరం పడితే గోశాల ముందు వున్నా మట్టిను తోడేయగా పాతల గంగ భూమి నుంచి ఉబికి రావడం తో అందరు ఆశ్చర్యానికి లోనయి సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఉబికి వచ్చే నీరు సంవత్సరం అంతా ఉంటుందని గోశాల వ్యవస్థాపకులు అయిదా రాజేష్ తెలిపారు.



# మాల మహానాడు ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

1927 డిసెంబర్ 25 న మనస్మృతిని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తగలబెట్టిన రోజు సరిగ్గా 96 సంవత్సరాల క్రితం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటరాని తనము యొక్క మతపరమైన ప్రాతిపదికన తిరస్కరణకు గుర్తుగా మనస్మృతి నీ తగలబెట్టినారు మహద్ సత్యాగ్రహం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు మహద్ సత్యాగ్రహం అనేది అంటరాని వారి ప్రజానీతిని పొందే హక్కును మానవత్వం గౌరవాన్ని స్వీకరించడానికి జరిగిన పోరాటం స్త్రీ హక్కులు మరియు విముక్తి కోసం మన స్మృతి ని బహిరంగంగా తగలబెట్టడం ఒక రాజకీయ చర్య ఎందుకు అంటే ఈ పుస్తకం కేవలం మహిళల పట్ల కాకుండా అంటరాని వారి పట్ల అశేష పేద ప్రజల పట్ల అమానవీయమైన ప్రవర్తనలను బోధించే నియమాలను కలిగిన ఈ మనస్మృతిని తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి ఏటా ఖమ్మం జిల్లాలో అంబేద్కర్ సెంటర్లో జరుగుతుంది.

# మంత్రికి స్వాగతం పలికిన భోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా నేరడిగొండ మండలం పరిధిలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద భోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు భోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 28 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీ స్కీములను ప్రజలకు అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తుందని ఇందుకు గ్రామస్థాయిలో ప్రతి నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రజలకు ఉద్యోగులకు అనుసంధానం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పై ప్రజలలో అపూర్వ స్పందన ఉందని అందుకే బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చోడ మండల మాజీ కన్వీనర్, ప్రస్తుతం మాదాపూర్ సర్పంచ్ మేహరజ్, ఇచ్చోడ మండలానికి



చెందిన పలువురు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి చేతుల మీదుగా ఆడే గజేందర్ గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పసుల చంటి,నియోజకవర్గ నాయకులు ప్రఫూల్ చందర్ రెడ్డి,కుర్మే మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు బద్దం పోతారెడ్డి, కపిల్ జాదవ్, సుభాష్, శ్రీకాంత్, ఇట్టేడి రాజు రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు అధికారులు రెండు రోజులలో ఏర్పాట్లు పూర్తి చేయాలి...

## జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**కొడంగల్, అక్షత ప్రతినిధి :**

బిరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ఆరు గ్యారంటీల అమలు కోసం ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6 వరకు అర్హుల నుండి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని అందుకోసం జిల్లా వ్యాప్తంగా అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. గూగుల్ మీట్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని నియోజకవర్గం, మండల, మున్సిపల్, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేసుకొని ఉదయం 8 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు రోజు రెండు ధాపాలుగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు.ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత,సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం మహిళలకు రెండు కౌంటర్లు, పురుషులకు ఒక కౌంటర్ చొప్పున వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారికి కావలసిన కుర్చీలు, టెంట్లు, త్రాగునీరు లాంటి సదుపాయాలు సమకూర్చాలన్నారు.ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ఒక రోజు ముందు ప్రతి గ్రామాలలో,వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అన్ని గ్రామస్థాయిలలో పట్టణ స్థాయిలో అన్ని వార్డులలో సభలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ సభకు వచ్చే ప్రజలు తమ దరఖాస్తులను పూర్తి చేసుకుని వచ్చేటట్లు చూడాలన్నారు. అన్ని పథకాలకు ఒకటే దరఖాస్తు ద్వారా స్వీకరించాలని తెలిపారు. ప్రతి టీంలో రెవెన్యూ, గ్రామపంచాయతీ అగ్రికల్చర్, పౌర సరఫరాలు, హెడ్మాస్టర్లు, ఎంఈవోలు, విద్యుత్, వైద్య శాఖల అధికారులు ఉండాలన్నారు. ఎనిమిది రోజులు పని దినాలలో ప్రతిరోజు రెండు గ్రామాల చొప్పున కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామ సభలు నిర్వహించి అవసరం మేరకు కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభలలో అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్,అక్షిత బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా సోమవారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి లోని పలు చర్చిలలో జరిగిన ప్రార్థనలో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. అనంతరం పైడిపల్లి బస్టాండ్ వద్ద నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పని చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను అరుణాకర్, పైడిపల్లి మాజీ సర్పంచ్ జన్ను అభిషేకం, సుధాకర్, హన్మకొండ ఏలియా, జాన్సన్, నక్క జాషువా, రవికుమార్, బాలరాజు, కుమార్, ఇనుగాల సుధాకర్, కడారి మోయస్, సృజన్, యుగంధర్, శ్రీను, నరేష్, పాల్గొన్నారు.



# కల్వరి టెంపుల్ లోఘనంగా క్రిస్మస్ వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ లోని కల్వరి టెంపుల్ లో క్రైస్తవ సోదర సోదరమణులు వేలాది భక్తులు ఉదయం నుండి ప్రార్థనలతో చర్చ్ వద్ద కి పోటెత్తారు. ప్రతీ సంవత్సరము లాగే ఈ సంవత్సరము కూడా ఆ యేసు క్రీస్తును ఆశీర్వాదం అందరిపై ఉండాలని అందరు బాగుండాలని భక్తులు ప్రార్ధనలు చేశారు. ప్రతీ ఒక్కరూ మానవత్వ విలువలు కలిగి క్షమా, దయ, ఇతరుల కి సహాయం చేసే గుణం ఉండాలని, లోక రక్షకుడు ఐన యేసు ప్రభువు జన్మ దినాన్ని పురస్కరించుకుని దైవ జనులు సతీష్ కుమార్ వారి ప్రార్ధన సందేశాలతో భక్తులను ఆకట్టుకున్నారు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడం కల్వరి టెంపుల్ సేవకులతో పాటు గా పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ ను కంట్రోల్ చేసి భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం: కొండి వెంకట్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం అందజేతగత కొన్ని సంవత్సరాలుగా బచ్చన్నపేట పట్టణంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆపదలో అండగా నిలుస్తూన్న సామాజికవేత్త కొండి వెంకటరెడ్డి మరో కుటుంబానికి అండగా నిలిచారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందిన శివరాత్రి రాజయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి సామాజికవేత్త, కేబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ,బిఆర్ఎస్ మండల నాయకులు కొండి వెంకటరెడ్డి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం అందించడం వారికి అండగా నిలవడంలోనే అసలైన సంతృప్తి అని, తన దృష్టికి వచ్చిన ఏ నిరుపేద కుటుంబానికి అయినా సహాయం అందించడానికి ముందు ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మన ఆంజనేయులు, ఉప్పలయ్య, నరసింగరావు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఎం.ఏ నగర్ లో గృహప్రవేశం, క్రిస్మస్ పర్వదిన వేడుకల్లో జగదీశ్వర్ గౌడ్





శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఏ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గృహ ప్రవేశం కార్యక్రమం లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొని నవీన్ కుటుంబ సభ్యులకు శుభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రిస్టియన్ సోదర సోదరీ మణులు అత్యంత కన్నుల పండువగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినం ను పురస్కరించకుని ఎం. ఏ నగర్ లోనీ షారోన్ చర్చ్ సంఘ కాపరి సుకుమార్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. మనిషి మనుగడను దెబ్బ తీసే బలహీనతలు, నిరాశ ,నిస్పృహలకు దరి చేరకుండా నిత్యం సువార్తను తెలియ పరుస్తూ క్రమశిక్షణ గల జీవన విధానం అలవర్చి వారికి మేలును కలుగజేస్తు న్న పాస్టర్ సుకుమార్ దంపతుల సేవలను అభినందిస్తూ, మానవత్వ విలువలను, త్యాగం యెక్క విశిష్టతను ప్రభువైన యేసు క్రీస్తు మానవాళికి చూపిన సన్మార్గం లో అందరూ నడవాలి అని ప్రతీ ఒక్కరూ తోటి వారి పట్ల జాలి, దయ, క్షమా, గుణం కలిగి ఉండాలి అని ప్రేమను అందరికీ పంచాలి, పరస్పర సహకార భావంను కలిగి ఉండాలి అనే వారి సూక్తులను అనుసరించాలి అని ఈ సంధర్భంగా అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబ శివరావు, వీరేందర్ గౌడ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, దొంతి కార్తీక్ గౌడ్, చింతల సురేష్, రాంబాబు, మహిపాల్ రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్, హరీష్ గౌడ్, బాలూ, రవికుమార్ గౌడ్, నవీన్, తాండ్ర రామ చందర్ గౌడ్.నానీ, ఆసిఫ్ షరీఫ్, మన్నే విజయ్ ముదిరాజ్ , కే రాఘవేంద్ర, సత్యరాజ్ ముదిరాజ్, రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దామెర బెరాక చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**-సిస్టర్ అనసూయ ఏసు పాదం**





నాంపల్లి, అక్షిత న్యూస్:

మండలంలోని దామెర గ్రామంలో బెరాక ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బెరాక సంఘ సేవకులు సిస్టర్ అనసూయ ఏసుపాదం పాల్గొని మాట్లాడుతూ పాపులను రక్షించుట కొరకు లోక రక్షకుడిగా ఏసుప్రభు పశువుల పాకలో జన్మించాడని మానవ రేతిగా ఈ లోకానికి దిగివచ్చి ఎన్నో ఆశ్చర్య కార్యాలు ఎంతో మంది వ్యాధిగ్రస్తులను గుడ్డివారిని కుంటివారిని మరి ఎంతో మందిని స్వస్థతపరన ఆ దేవాది దేవుడు యేసు ప్రభువు అని వారు కొనియాడారు. అదేవిధంగా క్రిస్మస్ వేడుకలకు దామెర గ్రామ సర్పంచ్ దామెర యాదగిరి ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేకు కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బెరక ప్రార్థన మందిరంలో ప్రతి ఆదివారం ఆరాధనలు జరిపడం దామెర గ్రామంలోప్రతి ఒక్కరి గురించి ప్రార్థించడం సంతోషకరమని ప్రేమ అనురాగాలతో ఉంటున్న సంఘస్తులు అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం బేరాక సంఘం సభ్యులు సంఘ సేవకులకు సిస్టర్ అనసూయ ఏసుపాదం కి గ్రామ సర్పంచ్ యాదగిరికి సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో సంఘ పెద్ద సామ్యూల్, బ్రదర్ శ్రీశైలం, బ్రదర్ సైమన్, బ్రదర్ రమేష్ యాదగిరి, నవీన్, యాదగిరి, సిస్టర్ పద్మ, మరియమ్మ, అందాలు, పరిమళ, యవనస్తులు సండే స్కూల్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన కులస్థులు సమావేశం..!

## రేణుక ఎల్లమ్మ పండుగ తేదీల ఖరారు...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల, బండనాగారం గ్రామంలో ఈ సంవత్సరం మే లో రేణుక ఎల్లమ్మ పండుగను కులస్థులందరు ఏకమై ఘనంగా గుడి నిర్మాణం చేపట్టి వేదా పండితులతో యజ్ఞ యాగలతో విగ్రహ ప్రతిష్ట జరుపుకొని రేణుక ఎల్లమ్మ కళ్యాణం జీవిత చరిత్ర పంబాల వారిచే కథ నిర్వహించడం జరిగింది. అలాగే పదకొండు నెలల పండుగ దగ్గర పడడంతో ఎల్లమ్మ గుడి వద్ద, కుల సంఘం



అధ్యక్షులు ఇజ్జగిరి రాములు ఆధ్వర్యంలో కమిటీ,కులస్థులు పండుగ తేదీలను ఖరారు చేసుకున్నారు. తేది 29-02-2024 రోజున గురువారం సదరు బోనాలు, జోగు, పుట్టకుపోయడం, మైలాలు, గటపు కుండ, బియ్యం సుంకు, 01-03-2024 శుక్రవారం రోజున పట్నం, కల్యాణ కథ నిర్వహించడం జరుగుతుందని కమిటీ కులస్థులతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిడిగొండ సత్తయ్య,ఇజ్జగిరి మహేందర్, పరశు రాములు,ఇజ్జగిరి నరేష్, ఇజ్జగిరి సత్తయ్య, కమిటీ, కమిటీ సభ్యులు, కులస్థులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ కానుకగా క్రైస్తవ కుటుంబాలకు బట్టల పంపిణీ చేసిన :కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు అక్షిత ప్రతినిధి...

క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ కానుకగా క్రైస్తవ కుటుంబాలకు బట్టల పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు 111 డివిజన్ భారతి నగర్ లోని ఫేత్ టెంపుల్ చర్చ్ లో క్రిస్మస్ సెలెబ్రేషన్స్ లో పాల్గొని కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం క్రైస్తవ కుటుంబాలకు బట్టలు పంపిణీ చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో 111 డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, 112 డివిజన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ సింగ్, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, శాంతమ్మ, పీటర్, జాన్, పాస్టర్ ప్రశాంత్, ట్రేడ్ యూనియన్ నాయకులు జనార్దన్ రెడ్డి, చంద్ పాషా, నాయకులు రాజశేఖర్, నవీన్ గౌడ్, సామ్రాట్, పాషా, వినోద్, మీరజ్, తాహిర్ తదితరులు పాల్గొన్నారు.




# దేశయిపేట లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు హాజరైన మంత్రి సురేఖ

వరంగల్, అక్షిత బ్యూరో: క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ రోజు దేశాయిపేట్ లోని సెంటినరి బాప్టిస్ట్ చర్చి ఇందిరాగాంధీ సర్కిల్ వద్ద 13.డివిజన్ కాంగ్రెస్ నాయకులు జన్ను అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అటవీ, పర్యావరణ, దేవధాయ శాఖ మంత్రి కొండా సురేఖ మోరళీధర్ రావు క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసారు.



# ఆమ్ఆద్మీ పార్టీ బలోపేతానికి కృషి

**-ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




ఆమ్ఆద్మీ పార్టీ ని తెలంగాణ లో బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు.ఖమ్మంలో ఆప్ తెలంగాణ కోరో కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు అద్యక్షతన శ్రీనగర్ కాలనీలోని ఆపార్టీ జిల్లా కార్యాలయం లో జరిగిన జెనరల్ బాడీ సమావేశం లో ఆయన ప్రసంగించారు.మోదీ పాలనలో పేదలు ఉచిత విద్యా వైద్యం కు మార్గదర్శకం చేసిన ఆప్ మంత్రులపై కుంభకోణం పేరుతో సత్యేంద్ర జైన్ మనీష్ సిసోడియా ను జైళ్లలో నిర్బందించారని పార్లమెంటు లో మోదీని నిలదీసిన ఆఫ్ యంపి సంజయ్ సింగ్ ను జైలులో నిర్బందించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మోదీ నియంతృత్వ పాలనను ఓడించేందుకు ఇండియా కూటమిలో బాగస్వామ్యం వహించాలని మోదీని ఓడించే దేశానికి మనుగథ భవిష్యత్తు లేదని అన్నారు. ఎవరెన్ని కుట్రలను చేసినా ఆప్ మనుగడను, లక్ష్యం ను దెబ్బతీయలేరని అన్నారు.ఆమ్ఆద్మీపార్టీ దేశంలోనే ఓ ప్రత్యామ్నాయ పాలనా విధానం సృష్టించిందని అన్నారు.పేదల ఉచిత విద్యా వైద్యం మౌళిక సౌకర్యాలు కోసం నిరంతరం ఆమ్ఆద్మీపార్టీ పోరాడుతుందని అన్నారు.ఖమ్మంజిల్లా స్ధానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ఆఫ్ ను జిల్లా లో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఆఫ్ కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా జిల్లా లో ఆఫ్ కృషి ని వివరించారు.ఈ సమావేశంలో ఆప్ మాజీ రాష్ట్ర కన్వీనర్ బుర్రా రాముగౌడ్ ఆప్ తెలంగాణా మహిళా అద్యక్ష కార్యదర్శులు హేమా యమునా ఆమ్ఆద్మీ పార్టీ తెలంగాణా రైతుసంఘం ప్రదాన కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు ఆప్ యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు.అనంతరం ఖమ్మం జిల్లా నూతనంగా ఎన్నికైన కమిటీ తో కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు ప్రమాణం స్వీకారం చేయించారు.ఖమ్మం జిల్లా ఆప్ నూతన అద్యక్ష కార్యదర్శులు గా స్వర్ణ సుబ్బారావు గంధం పుల్లయ్య. ఖమ్మం జిల్లా ఆప్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది.ఖమ్మంజిల్లానూతన అద్యక్షులు గా స్వర్ణ సుబ్బారావు వైరా ప్రదాన కార్యదర్శి గా గంధం పుల్లయ్య మందిరం ఉపాధ్యక్షుడు గా పసుమర్తి శ్రీనివాస్ పాలేరు సహాయ కార్యదర్శి గా గుత్తా నాగేశ్వరరావు వైరా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిద్దెల రాంబాబు సత్తుపల్లి కోశాధికారి గా చల్లాకల్పన ఖమ్మం కార్యవర్గ సభ్యులు గా కుదురు పాక మదు ఖమ్మం బాబూలాల్ పవార్ వైరా ఎన్నికయ్యారు.ఎన్నికైన కార్యవర్గం చేత ఆమ్ఆద్మీ పార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు ప్రమాణం చేయించారు.

# నలుగురు వ్యక్తులు అరెస్ట్






**అదిలాబాద్/ అక్షిత బ్యూరో**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ లోని సర్కిల్ కార్యలయం లో డి ఎస్ పి నాగేందర్ ఆధ్వర్యంలో లో జరిగిన పత్రిక సమావేశంలో. సిరికొండ మండలంలోని రాజంపేట గ్రామనికి చెందిన పెందుర్ జంగు ని మధ్యప్రదేశ్ చెందిన వారు ఊరు ఊరు తీసురుగుతూ సారీలు దుస్తులు అముతూ గ్రామాలు తిరుగు ఉంటారు. డబ్బులు డబుల్ చేస్తా నాని చూపి ఆదివసీలను మేషం చేశారు.దాదాపు3.లక్షల వీరికి ఇవ్వడం జరిగింది. మళ్ళీ కెమికల్స్ కి డబ్బులు కావాలి అని 7 లక్షలు ఇవ్వండి అనడం తో బాధితుడు , ఇచ్చోడ సి ఐ చెంద్ర శేఖర్, ని సంప్రదించగా,సిరికొండ ఎస్ ఐ శ్రీకాంత్,ఇచ్చోడ ఎస్ ఐ నరేష్ ,సిసి ఐ ఎస్ ఐ సాయి, బృందం తో పట్టుకున్నామని ఉట్నూర్ డి ఎస్ పి నాగేందర్ తెలుపరు, వీరి వద్దనుంది 4 మొబైల్ ఫోన్స్,2 ద్విచక్ర వాహనాలు ,ఒక మహేందర్ %ఇబజ% వాహనము స్వాధీనం చేసుకున్నారు,వీరి మధ్యప్రదేశ్ లోని, సాగర్ జిల్లా చెందిన వారు,ఏ1 గా పరమాల్ గాఉండ్,ఏ2 గా కువర్ దేవి గాఉండ్, ఏ3 గా రాంవీర్ గాఉండ్,ఏ4 గా సలాం సింగ్ గాఉండ్, తెలుపరు.

# పేదింటి ఆడబిడ్డ మానస గౌడ్ పెళ్లికి అండగా నిలిచిన పంజాల శ్రీనివాస్ గౌడ్

**కొండపాక డిసెంబర్ 25 అక్షిత న్యూస్.**

కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన కూటిగంటి రేణుక వెంకటేష్ గౌడ్ ల కూతురు మానస వివాహం ఈనెల 29వ తేదీన ఉన్నందున రేణుక వెంకటేష్ గౌడ్ ల కుటుంబం పేద కుటుంబం అయినందున ఆ విషయాన్ని తెలుసుకున్న దుద్దెడ గ్రామ ఆదర్శ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పంజాల శ్రీనివాస్ గౌడ్ దుద్దెడలోని వారి ఇంటికి వెళ్లి ఆడబిడ్డ పెళ్లికి అండగా 10000 రూపాయలు ఇవ్వడం జరిగింది. పేదింటి కుటుంబాలకు తన దృష్టికి వచ్చిన ప్రతి విషయంలో కొండంత అండ అవుతున్న పంజాల శ్రీనివాస్ గౌడ్ ని బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, ఎండి మొహినుద్దీన్, మిద్దె శివకుమార్, మిద్దె రమేష్ అభినందించడం జరిగింది. ఈ విధంగా ఆర్థిక సహాయాన్ని అందించిన శ్రీనివాస్ గౌడ్ కి మానస తల్లిదండ్రులు రేణుక వెంకటేశం గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం చేయాలి







**వరంగల్,అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లారాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, హనుమకొండ జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మీటింగ్ హాలులో జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ...ప్రజలకు చేరువగా పాలనను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా నిర్ణీత కాలవ్యవధిలో సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ, అదేవిధంగా పట్టణ ప్రాంతంలోని ప్రతి మున్సిపల్ వార్డులోనూ సమర్ధవంతంగా నిర్వహించే విధంగా ప్రణాళికలతో ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులతో కూడిన ప్రతి బృందం రోజుకు ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం6 గంటల వరకు రెండు షిష్టలో సభలు నిర్వహించాలన్నారు. సభలలో ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. జనవరి 6వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో కార్యక్రమాన్ని పూర్తిచేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా, విద్యుత్తు, వ్యవసాయ, తదితర శాఖలతో బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహించే గ్రామ సభలలో ప్రజల నుండి వివిధ శాఖలతో కూడిన అధికార బృందాలు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ప్రజలకు అందజేసి వాటిని నింపడానికి తగిన ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు పత్రాన్ని నింపుకొని గ్రామ సభకు వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి ఒకరోజు ముందు ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో దండోరా వేసి ప్రచారం చేయించాలన్నారు. దరఖాస్తులను అందజేసేందుకు గ్రామ సభలకు వచ్చే మహిళల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభల వద్ద మౌలిక వసతులను కల్పించాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామ సభలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జి, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డిపిఓ జగదీశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా మను సంస్కృతి దహన కార్యక్రమం

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ నియోజకవర్గం అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మనుస్మృతి దహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొడంగల్ తాలూకా అంబేద్కర్ యువజ న సంఘం అధ్యక్షులు యు రమేష్ బాబు తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు ఎర్రంపల్లి శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మనస్మూర్తి పతులను ఢిల్లీ నడిగడ్డను వందలాదిమంది ఆధ్వర్యంలో కాల్చడం జరిగింది ఈ మనుధర్మ రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా స్త్రీలకు వంటింటికి మాత్రమే పరిమితం చేసిన ఈ మనుధర్మ శాస్త్రామ్ స్త్రీలకు ఎలాంటి హక్కులు లేకుండా బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి హక్కులు గాని విద్య వైద్యం రాజకీయం ఉండరాదని శూద్రులు అతిశూద్రులు అని నిచ్చెన మెట్ల వ్యవస్థ సృష్టించిన మను ధర్మశాస్త్రం ఈ కులం ఈ పని చేయాలి ఆ కులం ఆ పని చేయాలని కులాల మధ్య చిచ్చు పెట్టి మనిషిని మనిషిగా చూడని వ్యవస్థ ఒక మూగజీవాలకి ఇచ్చిన విలువ సాటి మనిషికి ఇయ్యలేదు కాబట్టి మనుధర్మ శాస్త్రం ని దహనం చేయడం జరిగిందని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కే చంద్రశేఖర్ సాయిలు కే దస్తప్ప బాలు హనుమంతుబలరాం శీను ఏం సాయి కుమార్ యు కార్తీక్ హనుమంతు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాటక రంగాన్ని యువత అందిపుచ్చుకోవాలి

## -ఖమ్మంలో ఘనంగా నెల నెలా వెన్నెల



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు 77వ నెల నెల వెన్నెల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాబందు నెల నెల వెన్నెల వ్యవస్థాపక సభ్యులు బుగ్గవీటి నర్సింహారావు ప్రజా కళాకారుడు ప్రజానాట్యమండలి నాయకుడు తల్లాడ మాజీ ఎంపీపీ చల్ల రంగయ్య చిత్రపటాలకు హాజరైన అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులు ఖమ్మం మాజీ మున్సిపల్ చైర్మన్ అఫ్రోజ్ సమీనా మాట్లాడుతూ నేటి సమాజంలోని అనేక అంశాలను జోడిస్తూ అద్భుతమైన నాటికలు నాటకాలు ప్రదర్శింపజేస్తూ ఖమ్మం ప్రజలకు పున్నమి వెన్నెలను అందిస్తున్నటువంటి నెల నెల వెన్నెల నిర్వాహకులు అభినందనీయులని నాటిక అంటే ఇది పాత తరం వాళ్ళది అనేటటువంటి అభిప్రాయంతో యువత ఉంటుందని ఈ అపోహను వదిలించుకొని నాటక రంగాన్ని యువత అందిపుచ్చుకోవాలని ఈ సజీవమైన కళకు జీవం పోయాలని ఈ సందర్భంగా అభిలాషించారు. మరో ఆత్మీయ అతిథులు తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల కొండలరావు మాట్లాడుతూ మిత్రులు చేస్తున్న ఈ కళాకృషి నవ్వుతో నా భవిష్యతి అన్న చందంగా ఉంటుందని ఎడదోవ పడుతున్న యువత పెడదోవ పడుతున్న యువత సన్మార్గంలో నడవడానికి ఇలాంటి నాటక రంగం ఎంతో దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కే దేవేంద్ర డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు ప్రజా కళాకారుడు చల్ల రంగయ్య ల గురించి వారి జీవిత విశేషాలను ప్రేక్షకులకు వివరించారు వారు కళారంగానికి చేసిన కృషిని కొనియాడుతూ వారు లేని లోటు పూడ్చలేనిదని ఆవేదన వెలుబుచ్చారు. బుగ్గ వీటి నరసింహారావు కుటుంబ సభ్యులు సతీష్ రాజేశ్వరి మరియు బొమ్మ రాజేశ్వరరావు నిర్వాహకులు అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్ మోటమర్రి జగన్మోహన్రావు నామ లక్ష్మీనారాయణ వేముల సదానందం యాంకర్ రవీందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో క్రిస్మస్ సంబరాలు



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లిటిల్ ఫ్లవర్ ఇన్నోవేటివ్ స్కూల్ లో ఏర్పాటుచేసిన క్రిస్మస్ సంబరాలలో జిల్లా ఎస్పీ అపూర్వరావుతో కలిసి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సిస్టర్స్ ను పాటలతో అలరించారు. అనంతరము కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,ఎస్. ఈ .పబ్లిక్ హెల్త్ వెంకటేశ్వర్లు సిస్టర్ శాంతా మేరీ, సిస్టర్ రోస్ లిండా, లిటిల్ ఫ్లవర్ సిస్టర్స్, తదితరులు పాల్గొన్నారు. అనంతరము సిస్టర్స్ మంత్రికి ఆశీర్వచనాలు అందజేశారు.



# బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## పాస్టర్ రెవరెండ్ వి యేసయ్య





**కోదాడ అక్షిత ప్రతినిధి**

స్థానిక నయా నగర్ లోని పాస్టర్ రెవరెండ్ వి యేసయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ రెవరెండ్ యేసయ్య మాట్లాడుతూ లోక రక్షకుడు యేసయ్య అని జ్ఞానులకు జ్ఞాని అని ఆయన మన హృదయంలోనే నివసిస్తాడని, సహోదర ప్రేమ క్షమాపణ గుణం ఆదరించే మనసు స్వస్థపరిచే వైద్యునిగా పాపుల రక్షకునిగా ఈ లోకంలో పవిత్రుడిగా జన్మించాడని ఆయన ప్రేమను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ నెంబర్ శ్రీమతి వంటపాక జానకి ఏసయ్య సూర్యాపేట జిల్లా పిఆర్టీయు గౌరవ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ ఉపాధ్యక్షులు బానోతు జగ్గు నాయక్, హెడ్ కానిస్టేబుల్ జాన్ సోంపు నాగేశ్వరరావు, సెలవరాజ్ శ్రీనివాస్ మోజస్, కళ్యాణ్,మౌనిక,మేరమ్మ శారా రాంబాబు సీత భాగ్యశ్రీ ఉమా తదితరులు పాల్గొన్నారు. తదుపరి క్రిస్మస్ కేక్ కట్ చేసిన అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరించారు.

